ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శనివారం 21 మార్చి 2026 | సంపుటి: 28 సంచిక: 01 | Saturday 21 march 2026 | Vol.No 28 Issue No .01 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్





- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి20 : తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు మిగతా2లో..

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

- అమ్మవారి గుడిలో భట్టి పూజలు



హైదరాబాద్,మార్చి20 : అసెంబ్లీలో బడజ్‌ఎట్ ప్రవేశ పెట్టడానికి ముందు తెలంగాణ కేబినేట్ బడ్జెట్‌ను ఆమోదించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గం సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మిగతా2లో..

# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

- హరీష్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్దం
- పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు
- తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు
- కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం
- మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం
- రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలకు చెల్లించాం
- కెసిఆర్‌ను గృహనిర్బంధం చేసిన కెటిఆర్, హరీష్ రావు
- హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం
- డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- మీడియతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి 20 : ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మిగతా2లో..

# ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

- రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు,
- శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 20 :తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం అన్నారు. దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు మిగతా2లో..

# నేడు రంజాన్ పండగ

## సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు



హైదరాబాద్,మార్చి 20 :రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ మిగతా2లో..

# బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

- అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ,
- బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



మిగతా2లో..

# సిఎం రేవంత్‌ను కలిసిన కాంగ్రెస్ విప్‌లు



హైదరాబాద్,మార్చి 20 : శాసనసభ,మండలిలో విప్‌లుగా నియిమితులైన వారు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు విప్‌లుగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. అద్దంకి దయాకర్, వేముల వీరేశం,బల్మూర్ వెంకట్ తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలో సిఎం ఛాంబర్‌లో వీరు కలిసారు. మిగతా2లో..

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

## డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,మార్చి 20 :అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట మిగతా2లో..



# భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- మూడు దశల్లో దేవస్తానం అభివృద్ధి పనులు
- మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు

హైదరాబాద్,మార్చి 20 :తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ మిగతా2లో..

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

- ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

మిగతా2లో..



# జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

- 20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం
- ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ
- మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు
- ఉగాది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి,మార్చి 20 :ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ మిగతా2లో..

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్,ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం



స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

గర్వకారణం అన్నారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే,అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం అన్నారు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం.ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది.ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం.దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది.ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు. రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు జరిగాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

## నేడు రంజాన్ పండగ

ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

భేటీలో.. రాష్ట్ర బ్జడెట్ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. అంతకుముందు బడ్జెట్ ప్రతులను తీసుకుని డిప్యూటి సిఎం భట్టి సచివాలయ ప్రాంగంణంలోని అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

హైదరాబాద్,మార్చి 20 : అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

'సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు.రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తిరగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి.

జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మీ గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ.44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలాయింపుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. గాంధీ విగ్రహం పెట్టొద్దని అనడం సరికాదని, గాంధీ దేశానికి ఆదర్శపురుషుడని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు. ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వానిది.. తమది కాదని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై కమిటీ అధ్యయనం చేస్తోందన్నారు. మార్పులపై కమిటీ నివేదికే ఫైనల్ కాదన్నారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత మార్పులు తీసుకురాబోతున్నట్లు చెప్పారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

హైదరాబాద్,మార్చి20 : తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి విరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు.

కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు




మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

# సంపాదకీయం

## అభిశంసనతో సాధించేదేమిటి ?

సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండడంతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేన్ఏ ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం: ఒక వ్యక్తిపై కేసు నమోదు టూ టౌన్ పోలీసు హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 20సోషల్ మీడియా వేదికగా వాస్తవాలను వక్రీకరించి, మత సామరస్యానికి భంగం కలిగించేలా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వ్యక్తిపై సిద్దిపేట టూ టౌన్ లో కేసు నమోదు.సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎదురుగా ఉన్న ధరిపల్లి వెంకటయ్య అనే వ్యక్తికి చెందిన స్వంత స్థలంలో,వారితాతముత్తాతల కాలం నుండి పెద్ద గుట్ట దర్గాకు గుర్తుగా ఒక పురాతన చిల్లా ఉంది. ఆ చిల్లా కొంత కాలంగా శిథిలావస్థకు చేరడంతో, యజమానులు దానికి మరమ్మతులు (రిపేరు) చేపట్టి పునర్నిర్మిస్తున్నారు. అయితే, ఈ విషయాన్ని గమనించిన సిద్దిపేట సాజిద్ పూరాకు చెందిన జహంగీర్ అనే వ్యక్తి, ఆ చిల్లానుఎవరోకూల గొడుతున్నారంటూ తప్పుడు అర్థం వచ్చేలా వీడియో తీసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేశాడు. ఈ తప్పుడు సమాచారం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో, సిద్దిపేట టూ పోలీసులు తక్షణమే స్పందించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు చిల్లా ధరిపల్లి వెంకటయ్య వారి పూర్వీకులు తమ స్వంత ఆరాధన కోసం వారి స్వంత స్థలంలో నిర్మించుకున్నది. దానిని వారు ప్రస్తుతం కేవలం పునర్నిర్మాణం మాత్రమే చేస్తున్నారు. వీడియోలు లేదాఫోటోలతో ఎవరైనా కావాలనితప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, వర్గ విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలుతీసుకోబడతాయనీ, ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అన్ వెరిఫైడ్ (ధృవీకరించని) వార్తలను, వదంతులను నమ్మవద్దని సిద్దిపేట పోలీసులు కోరుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కోరారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషిచేయాలి

### డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు






ఖమ్మం, మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషిచేయాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు ఉగాది పండుగ పర్వదినాన ముదిగొండ మండలం సువర్ణగిరి రెవెన్యూ గ్రామంలోని శ్రీ వృద్ధగిరి లక్ష్మీ నరసింహస్వామి గుట్టను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సందర్శించి గుట్ట ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేడు ప్లాస్టిక్ వాడకం మానవ జీవితంలో భాగంగా మారిపోయిందని, ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వాడి ఎక్కడపడితే అక్కడ వదిలివేయడం వలన అది అనేక అనార్థాలకు దారితీస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు ప్లాస్టిక్ కవర్లను గుట్ట ప్రాంగణంలో పడవేయరాదని సూచించారు.మానవ జీవితానికి హానికల్గించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, తప్పనిసరి పరిస్థితులలో ప్లాస్టిక్ ను వాడిన తరువాత ఎంపిక చేసిన ప్రదేశాలలో మాత్రమే పడవేసి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరి బాధ్యత కీలకం

రాయికల్: మార్చి 20: రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో శుక్రవారం రోజున ప్రపంచ పిచ్చుకల దినోత్సవం మరియు ప్రపంచ అడవి దినోత్సవం ఘనంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లిపూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాంబయ్య హాజరై పక్షుల సంరక్షణ మరియు అడవుల పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు.

# విద్యార్థులు చదువులో రాజీ పడొద్దు

## ఎంచుకున్న లక్ష్యం దిశగా కృషి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మార్చి20(విజన్ ఆంధ్ర):విద్యార్థులు చదువులో రాజీ పడొద్దని, ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు,మూత్రశాలలను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాలలో కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.అలాగే తరగతి గదులు, కంప్యూటర్ విద్య, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించి, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధన విధానం, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ వంటి విషయాల్లో విద్యార్థుల ప్రగతిని పరీక్షించి, 9 వా తరగతి విద్యార్థులకు గణితంలోని పలు అంశాలపై సులభమైన పద్ధతి ద్వారా కలెక్టర్ విద్యార్థులకు బోధించారు.10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా వార్షిక పరీక్షల దృష్ట్యా రివిజన్ (పునర్విమర్శ) తరగతులను పక్కాగా నిర్వహించాలని సూచించారు.అదే విధంగా పాఠశాలలో పరిశుభ్రత, తాగునీటి వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో నాణ్యత పెంచాలని, ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు గణితంలో మౌలిక అంశాలు (Mean, Median, Mode) పట్ల స్పష్టత కల్పించాలని, అలాగే పాఠశాలలో ఎన్సీసీ (NCC) కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 20 ( విజన్ ఆంధ్ర ): విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ తెరెసాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏర్పాటు చేసిన "అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సర్ జయిాస్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఇనగాల, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వయంగా అవార్డులు, ప్రైజులు అందజేసి, పిల్లలను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల ప్రాక్టీస్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 'క్రికెట్ లాంజ్'ను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పిస్తున్న యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూలి .. చదువుతో పాటు క్రీడలు, క్రమశిక్షణ విద్యార్థి జీవితంలో కీలకమని, పాఠశాల దశ నుండే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను అలవర్చుకుని దేశానికి గర్వకారణంగా ఎదగాలి అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి గారు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

## భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం

### జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లు




జగిత్యాల ఆర్ సి మార్చి 21(విజన్ ఆంధ్ర) జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని లిజిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత మరియు బి. రాజ గౌడ్‌లి తెలిపారు.శుక్రవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.**జిల్లా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ**నగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు.జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో.. ఏవో హకీమ్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తొలి పక్షుల వీక్షణ నివాసం ఏర్పాటు



ఖమ్మం బ్యూరో మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)వన్యప్రాణి సంరక్షణ మరియు ఎకో-టూరిజాన్ని ప్రోత్సహించే దిశగా తెలంగాణ అటవీ శాఖ ఒక ముఖ్యమైన ముందడుగు వేసి, సుందరమైన పులిగుండల ఎకో-టూరిజం ప్రదేశంలో తొలి పక్షుల నివాసాన్ని /స్థలాన్ని ఏర్పాటు చేసింది.దీని వలన పక్షుల అవాసానికి గాని పర్యావరణానికి గాని ఎటువంటి అంతరాయం కలగకుండా వాటి ఆవాశానికి ఎటువంటి నష్టం జరగకుండా ప్రజలకు, పక్షుల పట్ల వాటి జీవన శైలీ మరియు ఆహ్లాదాన్ని పొందడం కొరకు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రకృతి సోయగాలతో నిండిన అటవీ పరిసరాల్లో నిర్మించిన ఈ సదుపాయం సందర్శకులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు ప్రకృతి ప్రేమికులకు పక్షులను వారి సహజ వాతావరణంలో ఎలాంటి అంతరాయం కలగకుండా వీక్షించే అరుదైన అవకాశం కల్పిస్తుందిప్రకృతి ప్రేమికులు అందరూ పులిగుండల సౌందర్యాన్ని ఆస్వాదించి, మన సహజ సంపద సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ అటవీ శాఖ ఆహ్వానిస్తోంది.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా అబ్దుల్ నబీ



చింతకాని, మార్చి 20 ( విజన్ ఆంధ్ర ) చింతకాని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు అబ్దుల్ నబీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆశీస్సులతో ఈ పదవి దక్కడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.తనకు జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణకి అబ్దుల్ నబీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు...

# ఉమ్మడి వరంగల్ ను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం తరుపున శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాను విస్మరించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పై పెట్టిన శ్రద్ధ రాష్ట్ర రెండవ రాజధానిగా హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ వరంగల్ పై దృష్టి పెట్టలేదని తెలిపారు.వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, కొత్త ప్రాజెక్టులు,పరిశ్రమల ఊసే లేదని తెలిపారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల పథకం సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేని, పేదల పెన్నిది అయిన వరంగల్ ఎంజీఎంకు అవసరమైన నిధులు కేటాయించలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రస్తావించకుండా మరోసారి గత ప్రభుత్వాల మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల అర్హులైన మహిళలకు రూ. 2500 వారి ఖాతాలో జమ చేస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా సకాలంలో అందించడం లేదని తెలిపారు. వరంగల్ నగరంలోని మురికి వాడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక బడ్జెట్ లో లేదని తెలిపారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిజిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధి ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు.గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్స్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్ ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలనిఅధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మంత్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిసామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిసామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు.

## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో మేనేజర్ కందూరి రాములు కు కృతజ్ఞతలు తెలిపిన

### గాంధీ నగర్ సర్పంచ్ నిర్మల వెంకన్న



ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధి గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ లో యునైటెడ్ వె ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో సహకారంతో గ్రామంలో 15 ఎల్ఈడి సోలార్ లైట్లు వీధులలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్, నిర్మల వెంకన్న మాట్లాడుతూ గాంధీనగర్ గ్రామ వీధుల్లో వెలుగులు నింపేలా సోలార్ ప్యానల్ తో కూడిన లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా కరెంటుతో పని లేకుండా గ్రామాల్లోని వీధి దీపాలు వెలగడానికి ఉపయోగపడుతున్నాయని ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఈ కార్యక్రమం ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ కందూరి రాములు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో ములుగు కోఆర్డినేటర్ ల్యాగల రాజు, ఉపసర్పంచ్ వల్లపు మహేష్, కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, తేజావత్, హుని , లాకావత్, ఈర్య, రామావత్ సంధ్యా బిక్షపతి, భూక్య మంజుల రవి, లిక్కి కుమారస్వామి, గ్రామ పెద్దలు, భూక్య సుఖ్య, బానోత్ బాలు, బానోత్ లాలు, భూక్య శ్రీను, లావుడియా హరి, లావుడియా బాలు,లిక్కి మల్లయ్య, పచ్చిపాల శ్రీశైలం, మారబోయిన రవీందర్, పెద్ద బోయిన నరసయ్య

# దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

### ధర్మ సమాజ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు కరుణాకర్



ములుగు మార్చి 20విజన్ ఆంధ్ర ప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో ధర్మ సమాజ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజల కోసం 450 హామీలు ఇచ్చింది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువశక్తి పేరుతో నిరుద్యోగ యువతకు బిజినెస్ పెట్టుకొనుటకు అప్లికేషన్లను తీసుకోవడం జరిగింది. ఇకనైనా మా జీవితాలు బాగుపడతాయి అని చెప్పి ఆశతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశ ఎదురయిందనీ ఆ అప్లికేషనులను గాలికి వదిలేసి ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు అప్లికేషన్ చేయుటకు వెబ్సైట్ ఓపెన్ చేశారు.ఆ వెబ్సైట్లో అగ్రికల్చర్ ట్రాన్స్పోర్ట్ మాత్రమే అప్లికేషన్ చేయుటకు అవకాశం ఉంది. మీద కిరాణం షాపు, ఫోటో స్టూడియో, ఇంటర్నెట్, ఎలక్ట్రికల్ షాపు, లేడీస్ ఎంపోరియం, టైలరింగ్ షాపులు పెట్టుకున్న దానికి అవకాశం లేదు అప్పుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా దళితులకు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల స్కీం ఇస్తే దళితుల జీవితాలు బాగుపడతాయని హామీ ఇచ్చింది కానీ ఆ పథకం ఇవ్వడం లేదు 60-70 లక్షల దళితుల ఓట్లు వేయించుకొని అధికారానికి వచ్చిన తర్వాత దళితుల పట్టించు కోవడం లేదు గత టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు స్కీం పెట్టి ఇవ్వకుండా మోసం చేసింది ఇలా అగ్రవర్ణం వేలిమారెడ్లు ప్రభుత్వ ఏర్పడిన తర్వాత దళితులను మోసం చేస్తున్నాయి.. మా దళితులందరికి నేను ఒకటే మాట చెబుతున్నా ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పార్టీ అయిన ధర్మ సమాజ పార్టీకి మన ఓటు మనం వేసుకొని అగ్రకుల పార్టీలను ఓడించాలని కోరారు.

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఉగాది వేడుకలు





నిజామాబాద్ మార్చ్20:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని మొదట ఉగాది పచ్చడిని కుండలో తయారు చేశారు. పంతులు నరసింహమూర్తిచే పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం పంతులు నరసింహమూర్తి పంచాంగం చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడి, ప్రసాదాలను ప్రెస్ క్లబ్ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచ రెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనవాతిగా నిర్వహిస్తున్న ఉగాది పండగ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు, ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. రాజు, ఉపాధ్యక్షులు గోవిందరాజు, సతీష్ గౌడ్, ఈసీ సభ్యులు పబ్బు భూమేష్, కృష్ణ, నరేంద్ర స్వామి, ప్రెస్ క్లబ్ సభ్యులు రాజేష్, శ్రీనివాస్, సందీప్, రాజేష్, లతోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరంజాన్ మాస పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి .మార్చి 20: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర మాస రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాల తో, రంజాన్ పండుగను జరుపకోవాలని . అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని . రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక అని, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం జరిగినది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సమాజం కోసం ఎనలేని కృషి చేస్తున్నారు అని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని, బట్టలు పంపిణీ చేయడం జరిగినది అని, కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలిపారురంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఈద్గా ల వద్ద మరియు మసీదు ల వద్ద అన్ని రకాల ఏర్పాటు చేశామని ఎటువంటి లోటు రాకుండా అన్ని సౌకర్యాలు ,మౌళికవసతులు కల్పించాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# జిల్లాలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉంది

## ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా, మార్చి 19,(విజన్ ఆంధ్రా); జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్ లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిండర్ ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్ లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

## జిల్లా ప్రజలకు ప్రముఖుల రంజాన్ శుభాకాంక్షలు



నిజామాబాద్, మార్చి 20 : (విజన్ ఆంధ్ర )రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో కాలం వెళ్లదీయాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో శనివారం నాటి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

## అవినీతిపరులకు ఈ ఏడాది పరాభవం తప్పదు



నిజామాబాద్ మార్చ్20: (విజన్ ఆంధ్ర )అవినీతిపరులు, అక్రమాలు, అధర్మానికి పాల్పడే వారికి ఈ ఏడాది పరాభవం తప్పదని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. జిల్లా కేంద్రంలోని కిషన్ గంజ్ లో గల ఆర్యవైశ్య సంఘం (పట్టణ) ఆధ్వర్యంలో ఉగాదిని పురస్కరించుకొని పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...దాదాపు గత 52 సంవత్సరాలుగా వైశ్య సంఘానికి పంచాంగ శ్రవణం వినడానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సనాతన ధర్మం ఆచార వ్యవహారాలు పాటించడంలో వైశ్యులు ముందుంటారని కొనియాడారు. కేవలం హిందూ సంస్కృతిని పాటించడమే కాకుండా అందరిని ఏకం చేయడంలో వైశ్యుల పాత్ర కీలకమన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం జనవరి 1 నూతన సంవత్సర కాదని, ఉగాదినే కొత్త సంవత్సరమని తెలిపారు. యువత పోకడలకు పోకుండా ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు బ్రహ్మశ్రీ వేలేటి గౌరీ శంకర్ శర్మ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ 18 వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రాము, బీజేపీ స్థానిక 34 డివిజన్ కార్పొరేటర్ బంటు ప్రవీణ్ (పండు), ఆర్యవైశ్య సంఘం (పట్టణ) అధ్యక్షులు ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, కన్వీనర్లు లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పార్శి మారుతి గుప్తా, సుధాకర్ గుప్తా, రాజా ప్రతాప్ గుప్తా, నేతి మోహన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# టేకుల సుదర్శన్ రెడ్డిపై అనర్హత వేటు వేయాలి

**ఆస్తులు దాచిపెట్టిన సుదర్శన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**
**12 ఎకరాల భూదాన్ భూమిపై సమగ్ర విచారణ జరిపించాలి**
**కాంగ్రెస్ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి**
**ఎన్నికల కమిషన్‌ను మోసం చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేంతవరకు న్యాయ పోరాటం చేస్తా**

ఇబ్రహీంపట్నం, మార్చి 20 (విజన్ ఆంధ్ర ): ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందిన టేకుల సుదర్శన్ రెడ్డిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, ఎన్నికల కమిషన్‌ను తప్పుడు అఫిడవిట్‌తో మోసం చేసినందుకు ఆయనపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని శుక్రవారం ప్రజాభవన్ (కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ సుదర్శన్ రెడ్డి అఫిడవిట్‌లో అనేక అసత్యాలు పేర్కొన్నారని తీవ్రంగా ఆరోపించారు. తన ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించకుండా, కేవలం 13 ఎకరాలు 35 గుంటల భూమి మాత్రమే చూపించారని, తన భార్య మంజుల పేరు మీద ఉన్న భూమిని కూడా కేవలం 3 ఎకరాలు 33 గుంటలుగా మాత్రమే చూపించారని తెలిపారు. వాస్తవానికి వీరికి అధికంగా భూములు, ఆస్తులు ఉన్నప్పటికీ వాటిని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టి ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ వారి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని, పిల్లల పేర్లపై ఉన్న భూములు, వాహనాలు వంటి ఆస్తులను పూర్తిగా దాచిపెట్టారని ఆరోపించారు. అదేవిధంగా, సుమారు రూ.1.50 కోట్ల విలువ చేసే ఐదు ప్లాట్లు ఉన్నప్పటికీ కేవలం ఒక్క ప్లాట్ మాత్రమే ఉన్నట్లు చూపించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మాత్రం తనకు 50 నుండి 100 ఎకరాల భూమి ఉందని గొప్పలు చెప్పుకున్న వ్యక్తి, అధికారిక అఫిడవిట్‌లో నిజాలు ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. ఇది స్పష్టంగా ఎన్నికల చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని విమర్శించారు. ఇంకా తీవ్ర ఆరోపణలు చేస్తూ, దొంగ ఓట్ల ద్వారా ఎన్నికల్లో గెలుపొందారని పేర్కొన్నారు. ఈ అంశంపై తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని, వాటిని ఇప్పటికే కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదులు అందజేశామని చెప్పారు. భూదాన్ భూములకు సంబంధించిన సర్వే నెంబర్ 289/14లోని 12 ఎకరాల భూమిని అక్రమంగా పట్టాగా మార్చుకున్నారని, ఈ అంశంపై కూడా సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం రెండు ఓట్ల తేడాతో ఓడిపోయిన తనకు న్యాయం చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇలాంటి మోసపూరిత చర్యలపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని కమలాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేంతవరకు తాను న్యాయపోరాటం చేస్తానని టేకుల సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతను సన్మానించిన పాత్రికేయులు



ధర్మారం :పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రా నికి చెందిన తెలంగాణ వాణి పాత్రికేయుడు సుంచు మల్లేశం కు ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం పట్ల ధర్మారం మండల ఐజెయూ పాత్రికేయ విలేకరులు శుక్రవారం రోజున మహేశ్వర ఫంక్షన్ హాల్లో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం స్వామి రెడ్డి, ఐజేయు మండల పాత్రికేయులు కొత్తపల్లి శ్రీనివాస్, ఆశనవేణి రాజ్ కుమార్, గూడూరి లక్ష్మణ్, చిగిరి మల్లేశం, ఏదుల్ల ప్రభాకర్, మదన్మోహన్, ప్రవీణ్, తాళ్ల మధుకర్, దీపక్‌లు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి
## జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో వైద్యారోగ్య శిబిరం సందర్శన



నిజామాబాద్, మార్చి 20 :( విజన్ ఆంధ్ర) ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు, క్రీడలు, ఇతర అంశాలపై చక్కగా దృష్టి సారించవచ్చని హితవు పలికారు. మాక్లూర్ మండలం దాస్ నగర్ వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను రోజువారీగా తరలించేందుకు వీలుగా స్వచ్ఛ ఆటోను పాఠశాలకు పంపాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. గురుకులంలోని కిచెన్ ను, విద్యార్థినుల కోసం వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యమైన సరుకులు, తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. వివిధ విభాగాల వారీగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, చక్కటి ఆరోగ్యం కోసం ఆకు కూరలు, తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా, వెంటనే నిర్వాహకుల దృష్టికి తీసుకురావాలని, అశ్రద్ధ చేయకూడదని అన్నారు. సరైన ఆహార నియమాలను పాటిస్తూ, తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు. ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా, వార్షిక పరీక్షలను ఆత్మవిశ్వాసంతో చక్కగా రాయాలని సూచించారు. బాలికల భద్రత, రక్షణ, ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని, బయటి వ్యక్తులు ఎవరూ పాఠశాల లోనికి రాకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్వేత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, వైద్యులు సందీప్, శశిధర్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

## పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 19,( విజన్ ఆంధ్రా);నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ (కాండ్లి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు.ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మోగ్పల్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ మార్చ్ 20:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా , నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మోపాల్ పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం, భద్రతా చర్యలు మరియు సిబ్బంది పనితీరును సమీక్షించారు.కమిషనర్ పోలీస్ సిబ్బందికి ప్రజలతో మరింత స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, సూచించారు. అలాగే శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా, పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఉందని తెలిపారు.పోలీస్ స్టేషన్ కు సంబంధించినటువంటి బొలెరో వాహనం మరియు పెట్రోలింగ్ వాహనంల పనితీరును క్షుణ్ణంగా తనకి నిర్వహించారు. పెట్రోలింగ్ వాహనంలో ఏర్పాటు చేసినటువంటి ఫస్ట్ ఎయిడ్ కిట్ సామాగ్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి వాహనం కు సంబంధించినటువంటి, ఎల్లప్పుడూ కండిషన్ లో ఉంచుకోవాలి అని, తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ సౌత్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్ , ఎస్సై జెడ్. సుస్మిత , పోలీస్ స్టేషన్స్ ఇబ్బంది పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి: ఎంపీ జీ నగేష్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20(, విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ 2023 లో సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లు... 420 హామీలు వెంటనే అమలు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంధ్ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలిరైతు భరోసా వెంటనే విడుదల చేయావేల కోట్ల రూపాయిల కేంద్రం నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల జరుగుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి కార్యాలయాల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆదిలాబాద్ లోని జిల్లా కలెక్టర్ కి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా ఫెల్లమైందని ప్రజలకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన పార్టీ క్షమాపణ చెప్పి వెంటనే హామీలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్,రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు, జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా దేశదారు తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

## – వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ విజేందర్..



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20, (విజన్ ఆంధ్ర) మహారాష్ట్ర నుంచి అక్రమంగా దేశోద్ధారను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ రేండ్ల విజేందర్ తెలియజేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కుచలాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మహారాష్ట్ర నుంచి కుచిలాపూర్ గ్రామానికి అక్రమంగా దేశి దారు తరలిస్తున్న క్రమంలో శుక్రవారం ఏసీ ఎన్ఫోర్స్మెంట్ ఆదిలాబాద్ డి టి ఎఫ్ ఆదిలాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన దాడులలో సుమారు 5680 విలువ కలిగిన నైంటీ ఎంఎల్ పరిమాణంగాల ఒక్క వంద 42 దేశదారు మద్యం బాటిల్లను నిందితులనుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. మహారాష్ట్ర నుంచి తలమడుగు మండలంలోని కుచిలాపురం గ్రామానికి దేశదారును తరలిస్తున్న వారిలో యాకర్ పెల్లి నాగన్న ,పేటకులే లక్ష్మణ్ కాంపెల్లి రవీందర్ లు ఉన్నారని అన్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఆదిలాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు ఎవరైనా దేశదారు మద్యం రవాణా చేసిన, విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## ఐజ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



అలంపూర్ మార్చి 20 (విజన్ ఆంధ్ర)అధికారులు, ఇతర సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. శుక్రవారం ఐజ పిహెచ్ సి ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లో సరైన సంతకాలు చేయకపోవడం, లీవ్ లెటర్ ఇవ్వకుండా గైర్హాజరు కావడం, సంతకం పెట్టి విధులు నిర్వహించకుండా వెళ్లిపోవడం వంటి పలు కారణాలతో 9 మందికి షోకాజు నోటీసులు ఇవ్వాలని డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయిను ఫోన్లో ఆదేశించారు. ఒకరిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓపి రిజిస్టర్ ను పరిశీలించి ప్రతిరోజు సుమారు వందకు పైగా రోగులు చికిత్స నిమిత్తం వస్తున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎన్సిడి, ఎర్లీ డేట్ అఫ్ డెలివరీ, తదితర రిజిస్టర్లను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని అక్కడి వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు ఎక్కువగా జరిగేలా అవగాహన కల్పించాలని, సబ్ సెంటర్స్ లోను అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టోర్లో మెడికల్ కిట్లను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి వార్డులు, ఇతర భవనాల్లో అనవసరమైన ఫర్నిచర్, పాత సామాన్లను వారంలోగా క్లీన్ చేయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అయిజ పట్టణంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. స్టాక్ రిజిస్టర్ ను, ధరల పట్టికను పరిశీలించారు. రైతులు తమకు కావలసిన ఎరువులను నూతనంగా వచ్చిన యాప్ ద్వారా బుక్ చేసుకునే విధానంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా దరఖాస్తుకు ఈనెల 25 చివరి తేదీ కాబట్టి అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈనెల 22న ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడుతున్నందున రైతు వేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.అలాగే ఐజ లోని లక్ష్మీ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిర్ణీత గడువులోగా గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్న వారికి ఓటీపీ నెంబర్ వస్తుందని, నిబంధనలు పాటించకుండా బుక్ చేసుకుంటే ఉపయోగం లేదని అందుకు గల కారణాలు చెబుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఏజెన్సీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రతిరోజు బుకింగ్స్, సిలిండర్ల డెలివరీ, తదితర అంశాల గురించి కలెక్టర్ మాట్లాడారు. వినియోగదారులు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్ద బారులు తీరకుండా వారికి అవసరమైన సమాచారాన్ని అందజేసేందుకు హెల్ప్ డెస్కును కూడా ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్ కు ఆదేశించారు. చివరగా ఐజ కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ వంటగదిలో వండిన పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం వంటలు చేయకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డార్మెటరీ మరమ్మత్తులు ఉన్నందున విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యాలయం అభివృద్ధికి అవసరమైతే అదనపు నిధులను మంజూరు చేస్తామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందజేస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాలపై వాకబు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తన దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# శాంతినగర్ పి.హెచ్. సి. లో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించిన

## ----- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20,( విజన్ ఆంధ్ర) స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపుల అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలించి, చికిత్స వివరాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇటువంటి స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా క్యాంపులలో గుర్తించిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. దంతన్‌పల్లి పిహెచ్సిలో గుర్తించిన 10 మంది కంటి వ్యాధిగ్రస్తులలో 5 మందికి రిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా ఆపరేషన్లు చేయించినట్లు గుర్తు చేశారు. నేటి క్యాంపులో కూడా పీడియాట్రిక్, కార్డియాలజీ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, మరో 5–6 రోజుల్లో అదనపు కార్మికులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి సిఎస్ఆర్ నిధులతో మరిన్ని స్వచ్ఛ ఆటోలను సమకూర్చుతామని వెల్లడించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు 'గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల' వద్ద సీసీటీవి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు, జిల్లా ప్రజలకు రంజన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక లో భాగంగా 33 వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు రోడ్డా వాసవి – రవి దంపతుల గృహ ప్రవేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం 35, 33 వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మౌనిక, సయ్యద్ మెహబూబ్, సుచిత, జ్యోతి, నర్మదా, వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, లబ్ధిదారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# లోన లొటారం, పైన పటారం

## ప్రజలను మోసం చేసే బడ్జెట్ ఇది

## బీజేఎల్పీ ఉప నేత, ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20,(విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర బీసీలను పూర్తిగా మోసం చేసింది అని,ఉద్యోగులు తమ కష్టపడి జమ చేసుకున్న డబ్బులను కూడా తిరిగి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం, వారి నిరంకుశ వైఖరికి నిదర్శనం అని,రైతు భరోసా నిధులకు సరైన కేటాయింపులు లేకుండా ఈ బడ్జెట్‌ను ఎలా ప్రవేశపెట్టారు? అని...రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణం అని,రైతుల కోసం ఎంత నిధులు కేటాయించారో స్పష్టత లేదు అని ఇది రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తుంది అని,మొత్తానికి, శుక్ర వారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్‌గా నిలిచింది అని ఆయన తెలిపారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20 , (విజన్ ఆంధ్ర) ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ వ్యయం, వివిధ పెండింగ్ పనుల పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలం, విభాగం వారీగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వినియోగించుకుంటూ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిధుల వ్యయంలో పారదర్శకత ప్రదర్శించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ‍రవీందర్ రాథోడ్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరామ్, ఏఈఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్రకారుడు తుషార్ చిత్రకళా ప్రదర్శన ఘనంగా ప్రారంభం



హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ చిత్రకారుడు తుషార్ యొక్క ఏకవ్యక్తి చిత్రకళా ప్రదర్శన 14 మార్చి, న గ్రేటర్ నోయిడాలోని రేణుకా ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా ప్రారంభమైయింది. చండీగఢ్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్ సింగ్ ఈ ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. చిత్రకారులు, కళాభిమానులు ప్రముఖ అతిథుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా దీపం వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైందిఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ, గత 37 సంవత్సరాలకు పైగా అపార అనుభవం ఉన్న చిత్రకారుడు తుషార్, ప్రకృతి, సంప్రదాయాలు అలాగే, మానవ భావప్రకటనల ఇతివృత్తాలను ప్రతిబింబించే తన విలక్షణమైన శైలికి ప్రసిద్ధి చెందారు. ఆయన చిత్రాలు పటిష్టమైన కూర్పు, ప్రకాశవంతమైన రంగులలతో భావోద్వేగ లోతులను ప్రదర్శిస్తూ, వీక్షకులకు గొప్ప దృశ్యానుభూతిని అందిస్తాయి అని తెలిపారు.ఈ సందర్భంగా చిత్రకారుడు తుషార్ మాట్లాడుతూ,దశాబ్దాల అంకితభావంతో సాధనతో తాను పెంపొందించుకున్న విశిష్టమైన కళా భాషను అలాగే, సృజనాత్మక పరిపక్వతను చాటిచెప్పే ఇటీవలి చిత్రాల సమాహారం ఈ ప్రదర్శనలో ఉందన్నారు. కళాభిమానులు, సేకర్తలు, ప్రజలు ఈ ప్రదర్శనను సందర్శించి, ప్రదర్శనలో ఉన్న చిత్రాలను వీక్షించవలసిందిగా తుషార్ ఆహ్వానం పలికారు

# ముస్లింలకు ‘రంజాన్ తోఫా‘ పంపిణీ



మల్కాజిగిరి, మార్చి 20, (విజన్ ఆంధ్ర) : రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీ మసీదులో మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రంజాన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు అందజేస్తున్న తోఫా ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సభ్యులు మక్బూల్ ఖాన్, అయూబ్ ఖాన్,రషీద్ భాయ్, మైతాబ్, రఫీక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్య నారాయణ,సంపత్ రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి అధికారులను ఆదేశించిన

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శుక్రవారం స్థానిక టిటిడిసిలో సెన్సస్-2027 (జనగణన) పై టెక్నికల్ అసిస్టెంట్లు, ఛార్జ్ క్లర్కులకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సెన్సస్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని, ఇందుకోసం సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ వంటి ప్రత్యేక యాప్‌లు, పోర్టల్స్ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కింద ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందనీ, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ కింద మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా నమోదు ప్రక్రియను చేపడతారనీ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, ప్రతిరోజూ తహసీల్దార్లకు నివేదికలు అందించాల్సి ఉంటుందనీ, ప్రతి ఇంటితో పాటు ప్రతి వ్యక్తిని ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పక్కాగా సర్వే జరగాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్ల మధ్య పని విభజన సమానంగా ఉండాలని, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, పర్యవేక్షకురాలు నలందప్రియ, మాస్టర్ ట్రైనర్లు వినయ్, జగన్, శ్రీహరి, ఇతర అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పోలీసు నిజాయితీతో వ్యవహరించాలి

## పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని ఆకస్మిక పరిశీలన

## -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20, విజన్ ఆంధ్ర సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు, నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .......ఎట్టి పరిస్థితుల్లోనూ విధులలో నిర్లక్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలి అని, విధులలో సమయపాలన పాటిస్తూ ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సాయుధ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆయుధాన్ని పూర్తిగా శుభ్రపరుస్తూ ఉండాలని తెలిపారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి, ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవపేతంగా సాగిన పద్యకవుల సమ్మేళనం



హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : “శ్రీ పరాభవ“ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్. నామోజు బాలాచారి అధ్యక్షతలో పద్యకవుల సమ్మేళనం, ‘అవధాన పుష్కరిణి‘ అవధాన విద్యా సంబంధ అంతర్జాల మాసపత్రిక 8వ సంచిక ఆవిష్కరణ, కవులకు సన్మానము, సభా కార్యక్రమం శ్రవణానందకరంగా, సాంప్రదాయబద్ధంగా, వైభవపేతంగా నిర్వహంచ బడినది . బుధవారంనాడు హైదరాబాద్ లోని రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాల్ మొదటి అంతస్తు వేదికగా తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేసే విధంగా ఏర్పాటు చేసిన పద్య కవి సమ్మేళనం కార్యక్రమంలో ఎంతోమంది కవులు తమ పద్య కవితలను వినిపించి ప్రేక్షకుల ప్రశంశలను అందుకున్నారు. ఈ పద్య కవిసమ్మేళనంలో సరస్వతీ పుత్రులైన ప్రముఖ కవులు, పండితులు సంగనభట్ల నర్సయ్య, దోరవేటి, మరుమాముల దత్తాత్రేయ శర్మ, అన్నమరాజు ప్రభాకరరావు, ఆరవెల్లి శ్రీదేవి, చింతా రామకృష్ణ రావు, ఆచార్య ఫణీంద్ర, మండపాక మహేశ్వరి, సరస్వతీ రామశర్మ, వేదాల గాయత్రీ దేవి, ధనికొండ రవిప్రకాశ్,బండకాడి అంజయ్య గౌడ్,ముద్దు రాజయ్య,మాచవోలు శ్రీధర్ రావు, ముదిగొండ అమర్ నాథ్ శర్మ,ముత్యంపేట గౌరీశంకర శర్మ,మలుగ అంజయ్య,గౌరీభట్ల రఘురామ శర్మ, శాస్త్రుల రఘుపతి శర్మ, ఘట్టి భానుమతి, ఆశీర్వాదం,కమలేష్, కడియాల మధుసూదన్, ఏదుల్ల బాలరాజ్, తూర్పు మల్లారెడ్డి, సంగిశెట్టి ధనలక్ష్మి,దుబ్బాకుల కృష్ణస్వామి,చీదెళ్ల సీతాలక్ష్మి, వొజ్జల శరత్ బాబు, జి. పరమేశ్వర్, సముద్రాల శ్రీదేవి,వడిచర్ల సత్యం, భవాని జగదీశ్వర్ రెడ్డి,పాల్గొని ఎంతో అలవోకగా, ఆశువుగా వివిధ ప్రక్రియలలో పద్య కవితలను చదివి వినిపించి సభకు సాహిత్య సొబబులధారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ, తమను ప్రోత్సహిస్తూ తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇలాంటి పద్య కవి సమ్మేనాలు ఏర్పాటు చేయడం వల్ల తమ ప్రతిభను అందరికీ తెలియజేసే అవకాశం కలుగుతుందని, అది తమలో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని, కవితా పటిమను పెంపొందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ డాక్టర్. నామోజు బాలాచారి మాట్లాడుతూ, కవులను, కళాకారులను, సాహితీ వేత్తలను, పండితులను ప్రోత్సహిస్తూ వారిని తగురీతిలో సత్కరించడమే సాహిత్య అకాడమీ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అనంతరం నామోజు బాలాచారి, పద్య కవులందరినీ అభినందించి, గౌరవించి ఘనంగా సత్కరించారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో గౌతమ్ నగర్ డివిజన్ లో సమస్యలు పరిష్కారం

## కాలనీవాసులు హర్షం



మల్కాజిగిరి, మార్చి 20, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో గౌతమ్ నగర్ 182 డివిజన్ లో సమస్యలు పరిష్కారమవుతున్నాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్ ఆపోజిట్ దయానంద్ నగర్ రైల్వే స్టేషన్ లైన్ మెయిన్ రోడ్డు వద్ద గత కొన్ని నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ లీకేజ్ వల్ల కాలనీ వాసులకు, వాహనదారులకుతీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఇక్కడ అనేక మార్లు ప్రమాదాలు జరిగినా పట్టించుకునే నాథుడే లేడు. ఈ సమస్యను ఇటీవలే కాలనీవాసులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్ళారు. మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో జిహెచ్ఎంసి ఏఈ దివ్య, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ నవీన్ తక్షణమే స్పందించారు. సమస్యలను పరిశీలించి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు పూర్తి చేశారు. తాము ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుకు, కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈటల రాజేందర్ జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ

మల్కాజిగిరి,మార్చి 20,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరిపార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె , డివిజన్ బీజేపీ కార్యకర్తలతో కలిసి శామీర్‌పేటలోని ఎంపీ నివాసానికి వెళ్లి, ఆయన్ని కలిసి శాలువా, పూల గుచ్ఛంతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ఆయురారోగ్యాలతో ఉంటూ, ప్రజా జీవితంలో ఇంకా ఎంతో ఎత్తు ఎదగాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. కార్యక్రమంలోమంగేష్, ఓం ప్రకాష్, జగదీశ్ చారి, సంతోష్, సాయి సురేష్, సుమలత, మహేష్, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,మార్చి 20, (విజన్ ఆంధ్ర) మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో ‘తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‘ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఎఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో ‘టాస్క్‘ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులలో ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని,ఎఅలాగే, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువత ఈ ఉచిత, నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, ఈడియం బండి రవి, టాస్క్ మేనేజర్ సాయి, బోధన సిబ్బంది, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్య కమిషన్ నివేదికపై చర్చించిన టిపియూఎస్




ములుగు మార్చి 20;విజన్ ఆంధ్ర ప్రతినిధిశుక్రవారం ములుగు పట్టణ కేంద్రంలోని సెయింట్ ఆంటోని స్కూల్లో నిర్వహించిన సమావేశంలో టిపియూఎస్ నాయకులు మాట్లాడుతూ....తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోని వివిధ అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని,అవసరమైన విషయాలు ప్రస్తావించలేదని, చాలా అంశాలు సరి చేయాలంటూ,ఉపాధ్యాయులు తెలియజేశారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యావ్యవస్థలో పనిచేసే ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థను పోల్చడం సరికాదని ఖండించారు. 3.తక్కువ వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే ఉపాధ్యాయులను నియమించాలని అనుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. .ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు.

# రంజాన్ ను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు



మల్కాజిగిరి, మార్చి20, (విజన్ ఆంధ్ర): రంజాన్ ను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. బుధవారం రాత్రి వినాయక నగర్ మసీదులోఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రంజాన్ మత సామరస్యతకు ప్రతీక అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసం పురస్కరించుకుని పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణితో పాటుగా ఎంపిక చేసిన మసీదులకు ఇఫ్తార్ విందుల కోసం 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎన్ వీ సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ బాయ్,పిట్టల నాగరాజు,ఎస్ ఆర్ ప్రసాద్, వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,సంపత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్,సయ్యద్ మబ్బు,ఫరీద్,షకీల్, ఫరూక్, ఆశా, జాన్ బీ, బాలరాజ్ యాదవ్, ఆగమయ్య,బాబు, సత్యనారాయణ,మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

## అమ్మవారి గుడిలో భట్టి పూజలు

హైదరాబాద్,మార్చి20 : అసెంబ్లీలో బడజ్ఎట్ ప్రవేశ పెట్టడానికి ముందు తెలంగాణ కేబినెట్ బడ్జెట్‌ను ఆమోదించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గం సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో.. రాష్ట్ర బ్జడెట్ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. అంతకుముందు బడ్జెట్ ప్రతులను తీసుకుని డిప్యూటి సిఎం భట్టి సచివాలయ ప్రాంగణంలోని అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు.

# పేద ముస్లింలకు అండగా ప్రభుత్వం

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'రంజాన్ తోఫా'ను అందజేస్తోందని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం 9వ వార్డు లబ్ధిదారులకు రంజాన్ తోఫా కిట్లను వారి నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను గౌరవించడం మరియు పేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పవిత్ర రంజాన్ మాసంలో క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని, పట్టణ ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి, మున్సిపల్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్, బండమీది నరసింహ, కురుమూర్తి, బాలరాజు, షకీల్, అసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గో గ్రాసం ,దాణా వితరణ



ఖమ్మం, మార్చ్ 20 (విజన్ ఆంధ్ర )ఫాల్గుణ బహుళ అమావాస్యతో కూడిన పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.66,000/-ల విలువ కలిగిన గో గ్రాసమును, గో దాణా, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.48,000/-, టేకులపల్లి గోశాలకు రూ.11000/-, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 7,000/-ల విలువ గలిగిన దాణా ను దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు స్థంభాద్రి వాసుని మరియు నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు.ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, బుర్రి చంద్రయ్య, దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గోన్నారు.

# ఇళ్ల స్థలాల లిస్ట్ ను రీ సర్వే చేయాలి



ఖమ్మం మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)వెలుగు మట్ల భూదాన భూమిలో తొమ్మిది ఎకరాలలో 335 మంది నిర్వాసితులకు గుర్తించి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇందిరమ్మలను సాంక్షన్ చేసింది ఆ లిస్టులో అనేకమందినీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అనర్హులకు పట్టాలు ఇచ్చారని ఆ లిస్టు రీ సర్వే చేసి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు నష్టపరిహారాన్ని అందించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఖమ్మం అర్బన్ తాసిల్దార్ వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ వెలుగుమట్ల భూ బాధితుల సమితి నాయకులు కోటేశ్వరరావు మాటలు మాట్లాడుతూ అక్రమంగా ఎలాంటి ముందస్తు సమాచారము సర్వే లేకుండా హుటాహుటిన ఇల్లు కూల్చి అనేకమంది పేదలను నిర్వాసితులుగా మార్చారని దీని కారణంగా పేదలు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రభుత్వం ఇచ్చిన 335 అర్హుల లిస్టు అనేక అక్రమాలు ఉన్నాయని అన్నారు. వెలుగుమట్ల భూదాన భూమికి సంబంధంలేని 135 మందినీ రాజకీయ నాయకుడు రెవిన్యూ అధికారుల ఒత్తిడి కారణంగా బాధితులు చేరి లబ్ధి పొందారని నిజమైన బాధ్యతలను గాలికి వదిలేసారని వారు విమర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కి అనర్హుల లిస్టును అర్హుల లిస్టులను వేరువేరుగా అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు టి ఝాన్సీ వెంకటేశ్వర్లు కవిత ఉమా తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాల్లో సేవలకు విఘాతం కలగొద్దు

## ఏదుల, రేవల్లి నూతన భవనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



హొవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఏదుల, రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏదుల, రేవల్లి మండలాల్లో పర్యటించారు. ఆయా మండలాల్లో నూతనంగా నిర్మించి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ భవనాల నిర్మాణ నాణ్యత, సౌకర్యాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏదుల, రేవల్లి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలను నూతనంగా నిర్మించిన భవనాలకు షిఫ్ట్ చేసి, అక్కడ నుంచే ప్రజలకు సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల్లో ఫర్నిచర్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఈ నూతన కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని త్వరలోనే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందేలా నూతన కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏదుల తహసిల్దార్ మల్లికార్జున్, రేవల్లి తహసిల్దార్ సరస్వతి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రాష్ట్రం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 20 మార్చి సిద్దిపేట జిల్లా లోగల నంగునూరు మండలంలోని నర్మెట్టలో ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏరేవంత్రెడ్డిప్రారంభించనున్న ఫ్యాక్టరీ లో అడిషనల్ ఐఛా మహేష్ భగవత్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పలువురు అధికారులు పర్యటించి కార్యక్రమంనిర్వహించనున్న సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ మేరకు ప్రజా పాలనలో రైతు మహోత్సవం నిర్వహిస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులకుసూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు మరియు ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగానిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించేందుకు ఆయిల్పామ్ఫ్యాక్టరీయాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్ధిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ22వతేదీనాడుముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారిక పాసులను జారీ చేయడంజరుగుతుందని,హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్, ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, స్టాళ్ల సందర్శన, ఫ్యాక్టరీ పైలాన్ ఆవిష్కరణ, వివిధ నిర్మాణాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. ముఖ్యమంత్రి పర్యట పర్యటన వివిధ స్థాయిలలో విధులను స్త్రవి కేటాయించిన అధికారులు మాత్రమే ఉండి ఆయా శాఖలకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రజలకు సరిపడు మరుగుదొడ్లు, త్రాగునీరు వసతి కల్పించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్ సౌకర్యం, సౌండ్ సిస్టం, అంబులెన్స్ లు, ఫైర్ ఇంజన్, వైద్య శిబిరం, పార్కింగ్, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు ప్రాపర్ గా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఫుడ్ సేఫ్టీ, వ్యవసాయ, ఉద్యానవన, ఐ అండ్ పిఆర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'అల్లాహు అక్బర్' 'అల్లాహు అక్బర్' అబ్దుల్ మలిక్




ఖమ్మం బ్యూరో మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)సహరీ, ఇఫ్తార్, ఖురాన్ పఠనం, తరావీహ్ నమాజు సలతో సహనశీలత, కృతజ్ఞతాభావం కలుగుతాయి. మండే ఎండల్లో రోజా పాటించడాన ఆకలిని తట్టుకునే సహనం అలవడుతుంది. 'ఓ అల్లాహ్ ఇదంతా నీ కృపాకటాక్షాలతోనే సాధ్యం, నీరు వేలవేల కృతజ్ఞతలు..' అంటూ 'అల్లాహు అక్బర్' నినాదాన్ని బిగ్గరగా పరిస్తూ ఈద్గాహకు చేరుకుంటారు. 'తబబ్బలల్లాహు మిన్నా వ మిన్ కుమ్.. అంటూ వేడుకుంటారు. రంజాన్ ఆరాధనలను అల్లాహ్ స్వీకరించాలనే విన్నపం అదినెల రోజుల రంజాన్ ఉపవాసాలు దిగ్విజయంగా పూర్తిచేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపే శుభసందర్భమే ఈదుల్ ఫిత్ర పర్వదినం. ఈద్గాహ్ మైదానానికి చేరుకుని అల్లాహ్ ఘనతను చాటిచెప్పే ముస్లిముల హృదయాలు పులకించిపోతాయి. 'ఓ అల్లాహ్ ! మేము 30 దినాలు పాటించిన రంజాన్ రోజాలు, సమాజులు, సహారీ, ఇస్తారు అన్నీ నువ్వు పెట్టిన భిక్షే అంటూ ఆనంద బాష్పాలు రాల్చే శుభఘడియలు. రంజాన్ నెలలో అల్లాహ్ కు ఇచ్చిన వాగ్దానాలు మిగిలిన పదకొండు నెలలూ ఆచరణకు నోచుకోవాలని ఆశిస్తారు. ఈ స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగించే భాగ్యాన్ని ఇవ్వమని విన్నవించుకుంటారు. రెండు రకాల షుక్రానా నమాజు చేస్తారు. ఈ రంజాన్ నుంచి మళ్లీ వచ్చే రంజాన్ వరకూ స్వర్గాన్ని ఉపవాసకుల కోసం ముస్తాబు చేస్తారు. అలాంటి పండుగను మరోసారి ఇచ్చినందుకు అల్లాహ్ కు షుక్రియా తెలియజేస్తారు.రంజాన్ ప్రత్యేక రోజుల్లోనే కాదు.. ఏడాదంతా ఇలానే జీవించేలా ఆశీర్వదించమని అల్లాహ్‌ను వేడుకుంటారు. "నెలంతా ఎన్ని ఆరాధనలు, మరెన్ని పుణ్యకార్యాలు నిర్వహించినా వాటిపట్ల మాకు రవ్వ గర్వం కలగకూడదు. పాటించిన ఉపవాసాలు, పఠించిన ఖురాన్, రాత్రి వేళల్లో నిద్రను త్యాగంచేసి ఆచరించిన నమాజులు, జకాత్, ఫిత్రా దానాలను కారుణ్యంతో స్వీకరించు ప్రభూ! మా శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని 'ప్రసాదించు' అని వేడుకుంటారు. నమాజు తర్వాత ఒకరికొకరు 'ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. పరస్పరం ఆలింగనం చేసుకుని ప్రేమను చాటుకుంటారు.అందరి పండుగఈదుల్ ఫిత్ర పండుగ నాడు ముస్లిమ్ లందరూ తమ స్థాయికి తగినట్లు ఉన్నంతలో గొప్పగా వేడుక చేసుకుంటారు. ఇంటిల్లి పాదీ కొత్తబట్టలు ధరించడం, అత్తరు పరిమళాలను పులుము కోవడం ప్రవక్త సంప్రదాయంగా భావిస్తారు. షీర్ ఖుర్మా పాయసాన్ని దగ్గరి బంధువులు, మిత్రులు, ఇరుగుపొరుగు వారికి అందించి ఆత్మీయతను చాటుకుంటారు. తమకు అల్లాహ్ అనుగ్రహించిన భాగ్యాలను అందరితో పంచుకోవాలన్నది ప్రవక్త -బోధన పిత్రా, జకాత్ దానాలతో నిరుపేదలు సైతం పండుగను సంతోషంగా చేసుకుంటారు. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఫిత్రా దానాన్ని లెక్కించి పేదలకు పంచాలన్న ప్రవక్త సూక్తిని పాటిస్తారు. ఇవ్వదగిన స్థితిలో ఉండి కూడా ఫిత్రా చెల్లించకపోతే ఉపవాసాలు అల్లాహ్ స్వీకరణకు నోచుకోవు అన్నది ప్రవక్త హెచ్చరిక.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట మార్చి 20:(విజన్ ఆంధ్ర)2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో జనాభా గణన 2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి సెక్షన్ క్లార్క్ లు, టెక్నికల్ అసిస్టెంట్లకు మార్చి 20, 22, 23 తేదీలలో మూడు రోజుల పాటు ఇళ్ల జాబితా, గృహ గణన హెచ్ ఎల్ ఓ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా గణన నిర్వహణకు అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశగా ఇళ్ల జాబితా హౌస్ లిస్టింగ్, గృహ గణన మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు, రెండో దశగా జనాభా గణన 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. 01 మార్చి 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు. ఈసారి జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ లు , వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపడతారని, ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన సందర్భంగా ఇంటి నిర్మాణం, పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీరు, మురుగు పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి సౌకర్యాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలపై ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సీపీఓ కిషన్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జనాభా గణాంక అధికారి రవీంద్ర నాయక్ మండలాల వారీగా గణన బ్లాకుల విభజన, గణన విధానం పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వి. రామారావు, ఉప గణాంక అధికారి ఎం. రాజేష్, బి. కోటేశ్వరరావు, పర్యవేక్షకులు దున్న శ్యామ్, మండల ప్రణాళికా గణాంక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిని అపరిశుభ్రం చేయకండి

## షేఖ్ అబ్దుల్ బాసిత్



ఖమ్మం మార్చ్ 20 ( విజన్ ఆంధ్ర)స్వచ్ఛత విశ్వాసం లో సగ భాగం. నీరు, మానవాళికి దేవుడు ఇచ్చిన గొప్ప వరం.దానిని అపరిశుభ్రం చేయకండి. షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు.నడిచే దారిలో, చెట్ల నీడలో, ప్రవహించే నీళ్లలో మల మూత్ర విసర్జన చేయడం మహా పాపం అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.రంజాన్ మాసం చివరి శుక్రవారం "జుమ్మతుల్ విదా" సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని" మస్జిద్ ఎ ఖుభా" ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మన చుట్టూ ఉన్న ప్రదేశాలను అపరిశుభ్ర పర్చడం ముఖ్యంగా ప్రాణ కోటికి మూలాధారమైన నీటిని కలుషితం చేయడం, ఆరాధనలు ఇతరులకు చూపడానికి ప్రదర్శన కోసం చేయడం మహా పాపం అని ఇస్లాం బోధిస్తుంది అన్నారు.భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కల దేశం అని, ఇక్కడ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వారి వారి ఆరాధనలు చేసుకోవాలి అని అన్నారు.మీ చేతల ద్వారా, మీ చేష్టలతో చివరికి సైగలతో సాటి మానవాళికి నష్టం కష్టం కలిగించ రాదని అల్లాహ్ సెలవిచ్చాడు అని తెలిపారు.నెల రోజుల ఉపవాస దీక్ష తో అలవర్చుకున్న మంచి మానవతా విలువలు మిగతా పదకోండు నెలలు ఆచరించి సమాజంలో ఆచరణలో చూపాలని కోరారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే మనసులో కల్మషం, ఈర్ష్య, ద్వేషం, పగప్రకోపాల దరి చేరకుండా నివ్వకుండా ప్రేమానురాగాలు పంచుతూ పరస్పరం కలిసి మెలిసి జీవించాలి అని కోరారు.ఈ సందర్భంగా రంజాన్ నెల సాంతం మసీదు లో స్వచ్ఛంద సేవ చేసిన సోను బాయ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మౌలానా మజహర్, అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్, సోను బాయ్, రఫీ, మేనేజర్ అజ్వర్, మతీన్ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నామ



ఖమ్మం , మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు.

అలాగే మైనార్టీ విద్యార్థులకు

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## హామీలు పెద్దవిడ కేటాయింపులు చిన్నవి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 20,..తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు 3,24 ,234లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారం గానికి కేవలం 26,674 కోట్లు మాత్రమే కేటాయించారని 8.23%నిధులు మాత్రమే విద్యకు కేటాయించిందని , గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం 1.18%నిధులు కేవలం అంటే 3566కోట్లు మాత్రమే పెంచారని, ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కానీ మూడవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, ఈ బడ్జెట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి అరకొర నిధులు కేటాయించారని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు నిధుల ఊసే లేదని,ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు, 5 లక్షల విద్య భరోసా కార్డు వంటి హామీల అమలు ఊసే ఈ బడ్జెట్ లో లేదని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థులకు ఈ బడ్జెట్ ద్వారా లాభం ఏం లేదని, ఈ బడ్జెట్ ద్వారా ఉమ్మడి జిల్లా విద్యార్థి, యువకులకు కొత్తగా లాభం చేరింది ఏం లేదని మణికంఠ రెడ్డి అన్నారు

# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

## నేడు పవిత్ర రంజాన్ పండగ

హైదరాబాద్,మార్చి20: పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు.

ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు.

# ఖమ్మంలో 5వ రోజు కు చేరిన జర్నలిస్టు దీక్ష

## జర్నలిస్టు కె. రాంబాబు ఆవేదన

ఖమ్మం బ్యూరో మార్చ్ 20 (విజన్ ఆంధ్ర) ఖమ్మం ప్రెస్ క్లబ్ వేదికగా గత ఐదు రోజులుగా నిరాహార దీక్షలో పాల్గొంటున్న, జర్నలిస్టు కే. రాంబాబు తన దీక్ష లక్ష్యాన్ని, జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో, అన్ని జర్నలిస్ట్ యూనియన్ ల నాయకత్వాలను ఏకతాటి పైకి వచ్చి, లక్ష్యాన్ని సాధించవలసిందిగా, తన ఆవేదన వ్యక్తం చేశారు. రాంబాబు మాటల్లో...జర్నలిస్టు మిత్రులారా, యూనియన్ నాయకులారా మీ అందరికీ హృదయపూర్వక నమస్కారంమీకు వినమ్రంగా తెలియజేయునది.నేను చేయు నిరాహారదీక్ష అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు రావాలని, ఇక కాలయాపన జరగొద్దని ఇప్పటికే 20 సంవత్సరాలుగా పని చేసిన కొంతమంది జర్నలిస్టులు చనిపోయి వాళ్ళ కుటుంబాలకు ఎటువంటి ఆసరా లేకపోవడం, చనిపోయిన జర్నలిస్టు సేవలను గుర్తించకపోవడం. వారు చనిపోక ముందే ఇటు యూనియన్ నాయకులు గాని ప్రభుత్వాలు గానీ ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ ఏమైందిగతంలో ఈనాడు ఆఫీస్ దగ్గర ఇచ్చిన ఇండ్ల స్థలాలు బేస్ మట్టం కట్టుకొని కూడా వదిలేసిన పరిస్థితిగత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల కోసమేనని తీసిన 23.02 ఎకరాల భూమి జర్నలిస్టులకు ఇవ్వకుండా ఎంతకాలం అలా పడి ఉండాలి. ఇది ఎవరి అలసత్వంగత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత రాంరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించబడినవి. అవి జర్నలిస్టులకు చెందలేదు ఇది ఎవరి లోపం.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టులందరికోసం ఎంతో కష్టపడి అన్ని అనుమతులతో 23.02 ఎకరాల భూమి తీసుకొచ్చి మీ నోటి కాడ పెడుతున్నా.. ఇక మీ ఇష్టం అని




చెప్పారుప్రస్తుత జిల్లా మంత్రులు ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన హామీలు, ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చే హామీలు అనేకం. జర్నలిస్టు సభలలో కూడా హామీలు ఇచ్చారుమంత్రులు దేవుళ్ళు.. వాళ్లు ఎప్పుడో హామీ ఇచ్చారు.హామీలు అమలు చేయించుకోవలసిన బాధ్యత జర్నలిస్ట్ యూనియన్లు పైనే ఉన్నదియూనియన్లలో ఉన్న కొంతమంది నాయకులు వల్ల జర్నలిస్టు సమాజానికి జరిగే నష్టం అంతా ఇంతా కాదు.జర్నలిస్టు యూనియన్ నాయకులారా.. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నా మీరు చేయాల్సిన పోరాటం నేను చేస్తున్నాను. పోరాటం చేయకపోతే ఇండ్ల స్థలాలు వచ్చేటట్టు లేవని మీరు పోరాటం చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు జర్నలిస్టుల చిట్ చాట్ లో స్పష్టంగా చెప్పారు. అయినా మీకు చీమకుట్టినట్టు కూడా లేదు.ఓ పదిమంది సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు యూనియన్ల కతీతంగా ఇండ్ల స్థలాలకోసం పోరాటం చేద్దామని కలిసికట్టుగా ప్రయత్నం చేస్తుంటే.. మీరు చెవిలో జోరీగలు లాగా దూరి మున్సిపల్ ఎన్నికలు అయిపోయేవరకు ఆగండి ఆ తర్వాత యూనియన్ నాయకులుగా మేమే పోరాటం చేస్తామని చెప్పి వారిని ఆపి సంతోషపడ్డారు. యూనియన్ నాయకులారా మున్సిపల్ ఎన్నికలు అయిపోలేదా.. ఇంకా ఎంతకాలం జర్నలిస్టులను మభ్యపెడతారు. దయచేసి జర్నలిస్టుల కుటుంబాలతో ఆటలాడుకోకండి. ఇప్పటికే కొంతమంది జర్నలిస్టులు చనిపోయి వాళ్ళ కుటుంబాలు ఆసరా లేక ఇబ్బందులు పడుతున్నారు.జనవరి 26, 2025 ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఇక యుద్ధమే అని అంబేద్కర్ సాక్షిగా హామీ ఇచ్చిన జర్నలిస్టు సంఘాలు ఎటుపోయాయి.ఎన్నిసార్లు గుర్తుచేసిన యూనియన్ నాయకులకు పట్టడం లేదు.యూనియన్లకు సంబంధించిన కార్యక్రమాలకైతే జర్నలిస్టులందరూ రావాలి విజయవంతం చేయాజర్నలిస్టులకు రావలసిన ఇళ్ల స్థలాల విషయంలో మాత్రం సంవత్సరాలుగా కాలయాపన జరగాలి.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాకపోవటం ముమ్మాటికి యూనియన్లే బాధ్యత.ఇప్పటికైనా జర్నలిస్టు యూనియన్లు ఐక్యమత్యంతో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఇళ్ల స్థలాల కోసం గత ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే ఆ సమస్య పట్టదు కానీ ప్రెస్ మీట్ పెట్టి డబ్బు తీసుకోవడానికి అయితే యూనియన్లు ముందుంటాయి. ఇది దారుణం.జర్నలిస్టుల సమస్య జర్నలిస్టులే పరిష్కరించుకోలేని పరిస్థితిలో ఉంటే ఇతరుల సమస్య మనమెందుకు..?జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో దయచేసి ప్రెస్ మీట్ లు పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు.

## క్రీడలుమానసికఉల్లాసానికి దోహదపడతాయి



ఊట్కూర్, మార్చి 20 ( విజన్ ఆంధ్ర) క్రీడలు ప్రతినిత్యం ఆడడంవల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని బిజ్వార్ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ లో ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులుప్రధానంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనిఅన్నారు. క్రీడలు ఆడడంవల్ల సంపూర్ణ ఆరోగ్యవంతం తో పాటు స్నేహభావం పెంపొందుతుందని క్రీడారంగంలో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన ప్రీమియంలీగ్ క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతి రవీందర్ రెడ్డి, ద్వితీయ బహుమతి నితిన్ గౌడ్ టీం సభ్యులు గెలుపొందినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు నగదుతోపాటు బహుమతులుఅందజేసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు సిద్దు. గోపి. గోపాల్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి భరత్, పి రాము, అశోక్,దొర లక్ష్మణ్, తదితరులుపాల్గొన్నారువిజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ

### -ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేట మార్చి 20( విజన్ ఆంధ్ర) రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా పరిధిలోని అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తున్నామని, ప్రధాన రహదారులు చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో తమ పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలలో ఇతరుల మనోభావాలను దెబ్బతీయగల, కించపరిచే పోస్టులు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాపై పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బ్యాత అని, పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య,నా× వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ఎంఐఎం కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ గా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### -- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ప్రభుత్వ విప్‌గా నియమితులైన యెన్నం శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. సభలో ప్రభుత్వానికి సంబంధించిన శాసనసభ కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు విప్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేల మధ్య సమన్వయం సాధిస్తూ ప్రభుత్వానికి బలం చేకూర్చే దిశగా వారు కృషి చేయనున్నారు. ఈ నియామకం పట్ల మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన నాయకుడికి ఇలాంటి కీలక పదవి దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి తమ రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం, సేవా దృక్పథంతో ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పదవీకాలంలో మహబూబ్‌నగర్ జిల్లాకు మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్‌గా ఆయన నియామకం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా అభివర్ణించారు. గతంలోనూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఇప్పుడు ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవకు మరింత అవకాశాలు లభించనున్నాయి. ఈ నియామకం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయాయి. పలుచోట్ల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకున్నారు.

## చిత్త శుద్ధి ఉంటేఆరు గ్యారెంటీలకు చట్టబద్దత చేయాలి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్

నారాయణపేట ప్రతినిధి మార్చి 20 (విజన్ ఆంధ్ర) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వా నికి చిత్త శుద్ధి ఉంటే చట్ట బద్దత తీసుకురావాలనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వీరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొండా సత్య యాదవ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.అంతకు ముందు మున్సిపల్ వివేకానంద పార్క్ నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్ కు చేరుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింద న్నారు. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి తొలం బంగారం, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభు త్వం మీద నమ్మకం పెట్టు కొని ఓటు వేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడం తో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారప డాల్సిన పరిస్థితి ఏర్పడుతోం దన్నారు.అలాగే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదా రులకుఅందడంలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు లు చేసుకున్న అనేక మంది వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలకు ఇప్పటికీ ఒక్క



పెన్షన్ మంజూరు కాలేదనీ విమర్శించారు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తు లను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులై న లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రి యను వేగవంతంచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిం చిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖా స్తులు సమర్పించి నప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. ఆ దరఖాస్తుల ను తక్షణమే పరి ష్కరించి ప్రజలకు న్యాయం చేయాల ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ తిరుపతి రెడ్డి,లక్ష్మి శ్యామ్ సుందర్,బలరాంరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్లు సత్య రఘుపాల్ రెడ్డి,ప్రభాకర్ ,రాఘవేంద్ర,సర్పంచ్ లు కే.నాగిరెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్ ,పార్టీ సీనియర్ నాయకులు కర్నీ స్వామి, మిర్చి వెంకటయ్య, టౌన్ బిల్డర్ వెంకటరాములు, శ్యాంసుందర్ గౌడ్ ,ఆశప్ప, రఘురామయ్య గౌడ్,గోపాల్ యాదవ్,డీలర్ అశోక్,సైదప్ప నక్క సత్యనారాయణ,దత్తు జాజాపూర్ మణి శంకర్ ,మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయి బన్ని,పట్టణ కమిటీ,మండల వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజ్వార్ లో ఈనెల 21 నుండి 26 వరకు జిల్లాస్థాయిభజనపోటీలు

ఊట్కూర్, మార్చి 20 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ లో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో జిల్లా స్థాయి హరినామ సంకీర్తన భజన పోటీలు ఈనెల 21నుండి 26 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులుసుధాకర్ రెడ్డి, దోరోళ్ల కృష్ణయ్య, దాసరి రామాంజనేయులు, వెంకప్పగౌడ్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ భజన పోటీలో పాల్గొనే భజభ టీమ్ భజనకు సంబంధించిన వాహిద్యాలు వారే తెచ్చుకోవాలిలని పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న భజన పరులు 9951906436,6300860260,8555828710, 9703863560,8008973495 నంబర్ లకు ఫోన్ చేసి పేర్లు నమోదుచేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన భజన టీం లకు శ్రీరామ నవమి రోజు నగదు బహుమతులు అందచేస్తారని అన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసినఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 20 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లాకు ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ నీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లా పరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. జిల్లాలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేసిజిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా పరిపాలన మరియు పోలీస్ శాఖలు సమిష్టిగా కృషి చేస్తామని నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు

# ప్రజా పాలనలో ప్రగతి బడ్జెట్

## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిధులు కేటాయింపులు

### -పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం



నారాయణపేట మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)ుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్, సామాన్యుడి కలలను సాకారం చేసే ప్రజా బడ్జెట్ అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సలీం శుక్రవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు.గత పాలకుల ఆడంబరాలకు భిన్నంగా, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఈ నిధుల కేటాయింపులు ఉన్నాయని అయన పేర్కొన్నారు. బడ్జెట్‌లో 6 గ్యారంటీల అమలు కోసం రూ. 50,713 కోట్లు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.ముఖ్యంగారైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతు భరోసాకు రూ.18,000 కోట్లు,పంట బీమాకు రూ. 1,886 కోట్లు మరియు సన్న వడ్ల బోనస్ కోసం రూ. 3,500 కోట్లు కేటాయించి ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకుందన్నారు.ుమహిళా సాధికారత సాధనయే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం కింద రూ. 4,305 కోట్లు మరియు గ్యాస్ సబ్సిడీ కోసం రూ. 23 కోట్లు కేటాయించడం శుభపరిణామని ుపేదల సొంతింటి కలను నేరవేర్చుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5,500 కోట్లు కేటాయించడం ద్వారా నిరుపేదలకు గూడు కల్పించే హామీని నెరవేరుస్తోందన్నారు.ువిద్య మరియు యువత స్వయం సంవృద్ధి కోసం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు రూ.5,000 కోట్లు,రాజీవ్ యువ వికాసానికి రూ. 5,800 కోట్లు మరియు విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 4,343 కోట్లు కేటాయించి యువత భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు.ుపట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు,భవనాల శాఖకు రూ.6,416 కోట్లు,రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.1,525 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్ర రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.అంతేకాకుండా, మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.1,500 కోట్లు మరియు ఉస్మానియా యూనివర్సిటీ పునరుద్ధరణకు రూ. 1,000 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయాలని కొనియాడారు.“ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదని,ఇది ప్రజల ఆకాంక్షల ప్రతిబింబమన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ఇటు సంక్షేమాన్ని అటు అభివృద్ధిని సమతూకం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి వాకిటి. శ్రీహరి , నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి మరియు మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాలు తెలంగాణను ప్రగతిపథంలో నిలుపుతాయి.“అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు స్పష్టం చేశారు.

## దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర దేవరకద్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు.కంప్యూటర్ రూమ్ ను సందర్శించి ఎన్ని కంప్యూటర్ లు పని చేస్తున్నాయి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదులు,డార్మిటరీ,డైనింగ్ హాల్ పరిశీలించారు.మధ్యాహ్న భోజనం రుచి చూశారు.అద్దె భవనం లో నిర్వహిస్తున్న పాఠశాలలో కొన్ని గదుల్లో తగినన్ని ఫ్యాన్ లు పని చేయక పోవడం కలెక్టర్ గమనించారు.విద్యార్థులకు వేసవి లో ఇబ్బంది లేకుండా ఫ్యాన్ లు అన్ని పని చేసే విధంగా చూడాలని,మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ను ఆదేశించారు

## ఈద్గాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ : చాహత్ బాజ్ పాయ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నగర పరిధిలోని ఈద్గాల్లో జరుగుతున్న ఏర్పాట్లను హన్మకొండ జిల్లా కలెక్టర్/గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.నగరంలోని ఎల్‌బీ నగర్, మాట్వాడ, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఉన్న ఈద్గాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న శానిటేషన్, తాగునీరు, లైటింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈద్గాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు.శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేసి, ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. స్థానిక మత పెద్దలతో మాట్లాడి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, షామియానా, టెంట్లు, మంచినీటి, సౌండ్ సిస్టం తదితర అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి,ఈఈలు రవి కుమార్, సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిక్షనరీల విరాళం

జన్నారం, మార్చ్ 20 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కిష్టపూర్ మాజీ సర్పంచ్‌కుమారులు డిక్షనరీలను విరాళంగా అందించారు. జన్నారం మండలంలోని కిష్టపూర్ ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు నిత్య జీవితంలో ఉపయోగప డేందుకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శిథర్ల శంకరయ్య కుమారులు రామ్మోహన్,ఉదయ్ కుమార్ (తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసి స్టెంట్)లు శుక్రవారంరోజున డిక్షనరీలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో



పాధ్యాయులు సుధాకర్ నాయక్, ఉపాధ్యాయు లు లక్ష్మయ్య, నాగలక్ష్మి, గీత, స్వరూప, వెన్నెల, అంగన్వాడీ స్వరూప, వనిత, శెట్టి రాజశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 20,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి అధికారులతో, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా బస చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వసతి గృహాలలో ఏవైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన వసతి గృహాలలో త్రాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, పైకప్పు లీకేజీ మరమ్మత్తులు, గ్రీల్స్ ఏర్పాటు, విద్యుత్ సంబంధిత పనులు, లెవెలింగ్ పనులు, తదితర నూతన మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తుల పనులను చేపట్టాలని అన్నారు. పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర రంజాన్ పర్వదినం సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది. ఉపవాస దీక్షల ద్వారా సాధించే ఆత్మశుద్ధి, సహనం, సేవాభావం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ పవిత్ర సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషం, శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాను. పరస్పర గౌరవం, ఐక్యతతో పండుగను జరుపుకోవాలి'' అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, నియమ నిబంధనలు పాటిస్తూ పండుగను సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట మార్చి 20:(విజన్ ఆంధ్ర)జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## బడ్జెట్లో బీసీలకు అన్యాయం.. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిదొగ్గశ్రీధర్

.కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 20.రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.. మూడు లక్షల 24 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించిన దానిలో బీసీలకు కేవలం 12 వేల కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించిందని జనాభా దామాషా ప్రకారం 50% పైగా ఉన్న బీసీలకు రెండు శాతం నిధులు కూడా కేటాయించలేదు.ఫీజుల బకాయిలు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థులకు నిధులు కేటాయించక పోవడం , అలాగే బీసీ సంక్షేమ వసతిగృహాలకు ఆహార బిల్లులు గత పది నెలల నుండి ఇవ్వడం లేదు అలాగే ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాల అద్దెలు గత మూడు సంవత్సరాల నుండి చెల్లించడం లేదు భవన యజమానులు అద్దె చెల్లించకుంటే బిల్డింగులను ఖాళీ చేయమంటున్నారు ఇలా బీసీ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయకరం.. బీసీ కార్పొరేషన్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఈ బడ్జెట్ లో ప్రకటించక పోవడం బీసీలను మోసగించడమేనని వారు తెలిపారు..

# జిల్లాలో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 20 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం,భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు,



తదితర అంశాలను ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల/ నిర్మూలనపై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్‌సీఐ లో -ఎన్ డి - ఆఫ్ ఈ - బి- రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం పైలట్ ప్లాంట్ ఏర్పాటు

హౌహైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్(ఏఆర్‌సీఐ)లో ఎన్ డి - ఆఫ్ ఈ - బి (నియోడైమియం-ఐరన్-బోరాన్) రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ పైలట్ ప్లాంట్‌ను భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈపైలట్ ప్లాంట్ ఏర్పాటు కార్యక్రమంలో భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం మాజీ కార్యదర్శి, ఏఆర్‌సీఐ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, మిధాని, మాజీ సీఎండీ, టెక్నికల్ రివ్యూ కమిటీ మెంబర్ డాక్టర్ ఎస్.కె.ఝా, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్(ఏఎన్ఆర్ఎఫ్) సీఈఓ డాక్టర్ శివకుమార్ కళ్యాణరామన్‌తో పాటు వివిధ పరిశ్రమలు, జాతీయ సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.నగరంలోని ఏఆర్‌సీఐలో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ స్ట్రిప్-కాస్ట్ అల్లాయ్ నుంచి ఫినిష్డ్ సింటర్డ్ మాగ్నెట్స్ వరకు పూర్తి స్థాయి తయారీ విధానాన్ని అవలంబిస్తుంది. దృఢమైన, స్వయం సమృద్ధి కలిగిన తయారీ వ్యవస్థ అభివృద్ధికి వీలు కల్పిస్తుంది.హౌఅరుదైన ఖనిజాల రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి, ప్రపంచ అరుదైన ఖనిజాల వాల్యూ చైన్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ పైలట్ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ సాంకేతికతలలో ఎన్ డి - ఆఫ్ ఈ - బి అయస్కాంతాలు అత్యవసరమైన భాగాలు.హౌఈ సందర్భంగా



ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ మాట్లాడుతూ, ప్రపంచ సరఫరా గొలుసులో తలెత్తే లోపాలు, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాలలో భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అరుదైన ఖనిజాలలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నిర్మించడంలో ఈ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 దిశగా పయనిస్తున్న వేళ, వనరుల పరిమితులను అధిగమించడం, కీలక సాంకేతికతలలో స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేయడం మన అభివృద్ధి వ్యూహంలో ప్రధానమని ఆయన అన్నారు. ఇలాంటి సదుపాయాల ఏర్పాటు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, ఆటుపోట్లకు తట్టుకునే సామర్థ్యాన్ని, పోటీతత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.హౌసంస్థాగత విధానాలు, మిషన్-ఆధారిత కార్యక్రమాల ద్వారా పరిశోధనలను భారీ ఆవిష్కరణలుగా మార్చడానికి ఒక అనుకూలమైన వ్యవస్థను నిర్మిస్తున్నామని అన్నారు. సరికొత్త సాంకేతికతలలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడంలో భాగస్వాములు కావాలని పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యాసంస్థలను ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ ఆహ్వానించారు.ప్రస్తుతం రేర్ ఎర్త్ మాగ్నెట్ సరఫరా గొలుసులు ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని చోట్ల మాత్రమే కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు. ఖనిజాల నుంచి అయస్కాంతాల తయారీ వరకు వాల్యూ చైన్ అంతటా స్వదేశీ సామర్థ్యాలను స్థాపించడం వల్ల సరఫరా భద్రత, పోటీతత్వం, సాంకేతిక నాయకత్వం పెరుగుతాయని, ఖర్చు తగ్గుతుందని అన్నారు.హౌసాంకేతికత ధ్రువీకరణ, సులభతర ప్రక్రియ, పరిశ్రమల సహకారం, ప్రదర్శన, స్వదేశీ ఆవిష్కరణలను వాణిజ్య తయారీ స్థాయికి తీసుకెళ్లడం, డీప్-టెక్ స్టార్టప్‌లు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడానికి ఈ పైలట్-స్కేల్ ప్లాంట్ ఒక కీలక వేదికగా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ మాట్లాడుతూ, అరుదైన ఖనిజాల వెలికితీత నుంచి అయస్కాంత తయారీ వరకు ఏఆర్‌సీఐ పూర్తిస్థాయి 'మినరల్-టు-మార్కెట్' వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని, ఇది పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు.కాగా, ఈ పైలట్ ప్లాంట్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని ప్రేరేపిస్తుందని, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, స్వదేశీ అరుదైన ఖనిజ అయస్కాంతాల సాంకేతికతల వాణిజ్యీకరణకు మద్దతు ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థ, అధునాతన మెటీరియల్స్ తయారీ వృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు

## రాష్ట్రం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొట్టం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 20 మార్చి సిద్దిపేట జిల్లా లోగల నంగునూరు మండలంలోని నర్మెట్టలో ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏరేవంత్రెడ్డిప్రారంభించనున్న ఫ్యాక్టరీ లో అడిషనల్ ఇంఛా మహేష్ భగవత్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వలువురు అధికారులు పర్యటించి కార్యక్రమంనిర్వహించనున్న సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ మేరకు ప్రజా పాలనలో రైతు మహోత్సవం నిర్వహిస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులకుసూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు మరియు ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగానిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించేందుకు ఆయిల్పామ్ఫ్యాక్టరీయాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్ధిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ22వతేదీనాడుముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారిక పాసులను జారీ చేయడంజరుగుతుందని,హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్, ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, స్టాళ్ల సందర్శన, ఫ్యాక్టరీ పైలాన్ ఆవిష్కరణ, వివిధ నిర్మాణాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. ముఖ్యమంత్రి పర్యట పర్యటన వివిధ స్థాయిలలో విధులను కేటాయించిన అధికారులు మాత్రమే ఉండి ఆయా శాఖలకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రజలకు సరిపడు మరుగుదొడ్లు, త్రాగునీరు వసతి కల్పించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్ సౌకర్యం, సౌండ్ సిస్టం, అంబులెన్స్ లు, ఫైర్ ఇంజన్, వైద్య శిబిరం, పార్కింగ్, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు ప్రాపర్ గా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఫుడ్ సేఫ్టీ, వ్యవసాయ, ఉద్యానవన, ఐ అండ్ పిఆర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి.పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకు వెళ్లేందుకు అనుమతించ రాదు

### -- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

### ఎస్.ఎస్.సి పరీక్షల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర జిల్లాలో జరుగుతున్న యస్.యస్.సి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించ రాదని,పరీక్ష కేంద్రంమొబైల్ జీరో జోన్ గా మార్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు

శుక్రవారం డిపార్ట్మెంటల్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ ద్వారాసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే తెలుగు, హిందీ లాంగ్వేజ్ పరీక్షలు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన పరీక్షలను కూడా అదే విధంగా ఎటువంటి సమస్యలకు తావు ఇవ్వకుండా, జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి లోపాలకు,గందర గోళం కు చోటు ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించే ముందు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలికలను మహిళా సిబ్బంది ద్వారానే తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కాపీయింగ్,అవకతవకలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నాయని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉందని, ప్రజలు గుంపులుగా



చేరడాన్ని అనుమతించరాదని చెప్పారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షలు ప్రారంభం నుంచి ముగింపు వరకు చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సందేహాలు లేదా సమస్యలు వచ్చిన వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పంపిణీకి ముందు సరిగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ .ఓ ఇన్‌చార్జ్ డి.పి.ఓ వెంకట్ రెడ్డి, ఏ.ఎం.ఓ డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీలో విద్యార్థుల మరణాలు అరికట్టుటలో సర్కారు విఫలం

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### అద్వకేట్ జగన్ మోహన్ అద్యక్షులు బీఎస్పీ జిల్లా.



విజన్ ఆంధ్ర నిర్మల్ మార్చ్ 20బాసర ఐఐఐటీలో నకిలీ బిల్లులు విద్యార్థుల సమస్యలను పక్కదారి పట్టించడం,దీర్ఘ కాలికంగా కొందరికి కాంట్రాక్టులు,అవినీతి ఆరోపణలు ఉన్నాయి,కావున ప్రభుత్వం బాసర ఐఐఐటీలో అవినీతి కాంట్రాక్టులను అవినీతి అదికారులపై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా బిఎస్పి అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.ఐఐఐటి బాసర విద్యార్థుల మరణాలు జరుగుతున్న ప్రభుత్వం నేటివరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో!!అని విమర్శించారు,పరిపాలన సౌలభ్యం కోసం విద్యా సమస్యల పరిష్కారానికి విద్యా శాఖ మంత్రిని నియమించాలని అద్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు, విద్యా సమస్యలు పరిష్కరించకుండా అవినీతి అధికారులతో బాసర ఐఐఐటి కొనసాగుతున్నదని అన్నారు, ముఖ్యంగా మెస్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై,నాసిరకమైన భోజనం విద్యార్థులకు అందించడం విద్యార్థులను ఆకాంక్షలను విస్మరించడం వంటి చర్యలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. పాత సీసాలో కొత్త సారా అనే విధంగా మిస్ కాంట్రాక్టులు సెక్యూరిటీ హౌస్ కీపింగ్ విభాగంలో పనిచేసే చిన్న ఉద్యోగాలకి ముడుపులు తీసుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నాయి అని అన్నారు, ఐఐటీ అవినీతి గురించి ప్రభుత్వం పట్టించుకోవడం అవినీతిని ప్రోత్సహించే విధంగా ఉందని విమర్శించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ప్రయోజకులు అవుదామని విద్యార్థులు బాసర ఐఐఐటీ వస్తే శవాలుగా ఇంటికి వెళ్లడం చాలా దారుణమని అన్నారు, ఈ నేపథ్యంలో బాసర ఐఐఐటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి పర్మినెంట్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులకు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను బాసర ఐఐఐటి ని నిర్లక్ష్యము చేసినారని, 10/10 మార్కులు వచ్చిన విద్యార్థులు గత ప్రభుత్వం 13 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్నదని జగన్ మోహన్ ఆరోపించారు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాసర ఐఐఐటివిద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసము తగిన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం ఇకనైన మరణాలు అరికట్టాలని,వెంటనే విద్యార్థుల శాఖ మంత్రిని నియమించాలని అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కల్చూరి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కల్చూరీ ( గౌడ్ ) ల మహాసభ



ఢిల్లీ మార్చి 17, 2026.ఢిల్లీలోని కాన్సి ట్యూషనల్ క్లబ్ లో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలలోని, వివిధ పేర్లతో పిలువబడుతున్న కల్చూరి ( గౌడ్ ) ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, మేధావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈమహాసభను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన రాజకీయ నాయకులు ప్రముఖులు వివిధ రాష్ట్రాలలో ఉన్నటువంటి వివిధ పేర్లతో పిలబడుతున్నటువంటి కల్చూరి ( గౌడ్ ) జాతి ఏకం కావటానికి సమయం ఆసన్నమైనదని తెలియజేస్తూ, ముందుగా గౌరవనీయులు శ్రీపాద నాయక్, కేంద్ర ఎనర్జీ మినిస్టర్ గారు మాట్లాడుతూ, భారతదేశం మొత్తంలో ఉన్న కల్చూరి (గౌడ్ ) జాతికి సంబంధించిన వారు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పేరుతో పిలవబడుతూ ఒకరితో మరొకరికి సంబంధాలు లేకుండా ఉండటం వలన మనకు మన వాళ్లను కలవలేక పోతున్నాము కాబట్టి అందర్నీ ఒక తాటి మీదుగా తీసుకురావడానికి మనమందరం కూడా ప్రయత్నం చేయవలసిన అవసరం చాలా ఉందని తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రముఖులు చేస్తున్న ప్రయత్నానికి అలాగే ఢిల్లీలో మనం ఒక పెద్ద మొత్తంలో ఒక భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి నేను సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి, అందుకు సంబంధించిన స్థలాన్ని పొందటానికి, మరియు అన్ని విధాలుగా ఈ యొక్క సంఘం ముందుకు పోవడానికి ఎల్లవేళలా మీ అందరికీ అన్ని విధాల సహకరిస్తారని తెలియజేస్తూ, పార్లమెంట్లో ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నుండి కల్చూరి ( గౌడ ) జాతికి సంబంధించిన 13 మంది ఎంపీలు అధికారికంగా ఉన్నారని తెలియజేస్తూ, త్వరలో వారి అందరితో మాట్లాడి వివిధ రాష్ట్రాలలో వాళ్ల ద్వారా ఫెడరేషన్ బలోపేతం చేయడానికి కృషి చేయవలసిందిగా వారి సహాయ సహకారాలు అందించవలసిందిగా ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ ప్రసంగించడమే కాకుండా సాయంత్రం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖులకు దాదాపు 100 మందికి తన స్వగృహంలో విందు ఏర్పాటు చేసి అందరిలో ఐక్యతను పెంపొందిస్తూ, ముందుకు వెళ్లడానికి ప్రోత్సాహాన్ని కల్పించడం జరిగినది తెలంగాణ రాష్ట్రం నుంచి మాజీ అప్కారి శాఖ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను అప్కారి, కల్చరల్, స్పోర్ట్స్ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రభుత్వంతో మాట్లాడి నీరాను ఆల్కహాల్ నుండి మినహాయింపు చేపించి, ప్రత్యేక జీవోను తయారు చేపించి ప్రభుత్వం చేత ఆమోదింపజేసి, హైదరాబాద్ కు గుండెకాయ లాంటి నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ భవనము నిర్మించి గౌడ జాతికి అంకితం చేయడం జరిగినది. అలాగే గౌడ భవనం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని, గౌడులు తాటి చెట్టు మీద నుంచి పడి ప్రమాదానికి గురైన వారికి ఎక్స్ గ్రేషియగా ఐదు లక్షల రూపాయలను, ఎక్సైజ్ వేలంలో వైన్ షాపులలో గౌడులకు ప్రత్యేకంగా 15% వాటాను కేటాయించే విధంగాను జీవోను తయారు చేయించడం జరిగినది. మరియు సేఫ్టీ మోకులు అందించడం జరిగింది . అలాగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వ సంపద పాపన్న గుట్టలను మైనింగ్ మాఫియా నుంచి కాపాడి వాటిని పాపన్న గుట్టలుగా



మార్పులు చేస్తూ ప్రత్యేక జీవోను తయారు చేయించి ఎప్పటికీ పాపన్న గుట్టలను, పాపన్న వారసత్వ సంపదగా ఈ భూమి మీద నిలబడే విధంగా క్రృషి చేయడం జరిగినదని తెలియజేస్తూ, అలాగే నేను భారతదేశంలోని ఏ మారుమూల గ్రామం నుంచి అయినా సరే మన కులస్తులు వివిధ పేర్లతో పిలుస్తున్నటువంటి వారు ఎవరు పిలిచిన ఎలాంటి కార్యక్రమానికైనా స్వయంగా హాజరై ఈ యొక్క ఫెడరేషన్ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేయుచూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖులు అన్ని రాష్ట్రాలలో కూడా తెలంగాణ మాదిరిగా, కల్చూరి ( గౌడు ) జాతి వారలకు 25 శాతం ఆబ్కారిలో ప్రత్యేక వాట కేటాయించే విధంగా



ప్రభుత్వం చేత జీవో చేయడానికి కృషి చేయవలసిందిగా కోరడం జరిగినది. గౌరవనీయులు పాక సత్యనారాయణ గౌడ్ అనంతపూర్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ఎంపీ గారు మాట్లాడుతూ, ప్రభుత్వంతో మాట్లాడి ఫాం బోర్డు ఏర్పాటు కోసం తాను కృషి చేస్తానని తెలియజేశారు. కర్ణాటక మాజీ మినిస్టర్ మల్లి కేయ గుత్తేదారు మాట్లాడుతూ త్వరలో జాతీయ స్థాయిలో నిర్వహించబోయే కుల గణన సర్వేలో మన కులస్తులు అందరూ కూడా ముందుగా కులం పేరు కలాల్ ( గౌడ్ ) అని తెలియజేస్తూ వివరాలను అందించినట్లయితే, దేశం మొత్తం మీద మనం ఎంత జనాభా ఉన్నామో తెలుసుకోవడమే కాకుండా, ఐక్యత, అభివృద్ధికి కులం పేరు ఉపయోగ పడుతుందని తెలియజేస్తూ, రాబోయే ఎన్నికలలో మనం ఎంతో మనకంత వాటా అనే విధంగా మనము పోరాడి సాధించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఫెడరేషన్ అధ్యక్షులు వి కుమార్ గౌడ్ మాట్లాడుతూ నా జీవిత లక్ష్యం వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడుతున్నటువంటి కల్చూరి (గౌడ్ ) జాతీయులను ఒకే గొడుగు కిందికి తీసుకొని రావటము పరమావధిగా పెట్టుకుని ఒకే దేశం – ఒకే





జాతి అనే నినాదంతో నేను పని చేస్తున్నానని, అందుకే ఒక ప్రత్యేక వేదిక ఉండాలని తలంచి ఈ యొక్క ఫెడరేషన్ స్థాపించానని తెలియజేస్తూ , జీవితాంతము ఫెడరేషన్ అభివృద్ధికి, కల్చూరి ( గౌడ్ ) జాతి ఐక్యత, అభివృద్ధి కోసం అందరిని ఏకం చేయడం నా ఏకైక జీవిత లక్ష్యమని తెలియజేశారు. పల్లె లక్ష్మణరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం ప్రెసిడెంట్, ఫెడరేషన్ ఫౌండర్ మెంబర్ మాట్లాడుతూ! తెలంగాణ లో గౌడ్ లను అందరిని ఏకం చేస్తూ, ఎన్నో హాస్టళ్ల ను నిర్మించామని, వివిధ సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వం ద్వారా కొన్ని సాధించామని, ఇంకా సాధించవలసినవి చాలా ఉన్నాయని అందుకోసం కృషి చేస్తున్నామని తెలియజేస్తూ, తాను జీవితాంతం కల్చూరి ( గౌడు ) జాతీయుల ఐక్యత కోసం అనుక్షణం సహకరిస్తానని తెలియజేయడం జరిగింది. చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ మెంబర్, గౌడ క్లబ్ ఇంటర్నేషనల్ తెలంగాణ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, కలాల్ ( గౌడ్ ) జాతి అన్ని రంగాలలో ఎదగాలంటే మనం మొదటిగా విధ్యాపరంగాను, వాణిజ్య పరంగాను, రాజకీయ పరంగాను ఎదిగినప్పుడే అది సాధ్యం అవుతుందని తెలియజేస్తూ, అలాగే మన కులం పేరు ముందు కలాల్ ( గౌడ్ ) అని పెట్టుకోవడం వలన మన ఓబిసి జీవో ప్రకారంగా, కలాల్, కలాలి, కల్వార్, ఈ మూడు కులాల పేర్లు ఉన్నందువలన మనం ఈ పేర్లతో వివిధ రాష్ట్రాలలో



ఏ పేరుతో పిలువబడేవారైనప్పటికి, వారంతా కూడా కులం వ్రాసేటప్పుడు గాని, చెప్పేటప్పుడు గానీ కలాల్ అని పెట్టుకోవాలి. ముఖ్యంగా ఫెడరేషన్ అభివృద్ధికి ధనం ఉన్నవాళ్లు ధన సాయం, సమయం ఇచ్చేవారు సమయం ఇవ్వటానికి, మేదస్సును కలిగిన వారు మేధస్సును ఇవ్వడానికి , మిగిలిన వారు సభలు సమావేశాలకు హాజరై, ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ గౌడ్ ప్రిజం మల్టీమీడియా సీఈవో హైదరాబాద్ వారు మాట్లాడుతూ, ఫెడరేషన్ అభివృద్ధికి సాంకేతిక సహాయం చాలా అవసరం. కాబట్టి! అట్టి సాంకేతిక సహాయాన్ని తాను అందిస్తూ, తాను ఎల్లప్పుడూ సేవలందించడానికి సిద్ధంగా ఉంటానని తెలియజేయడం జరిగినదిగంగుల గురునాథ్ గౌడ్ సాఫ్ట్ వేర్ డెవలపర్ మాట్లాడుతూ ఫెడరేషన్ అభివృద్ధికి సాంకేతిక పరంగా, టెక్నికల్ గా, వెబ్ సైట్ డెవలప్ చేయడానికి సహాయాన్ని అందించడానికి, అడ్మిన్ స్టేషన్ పరంగా, సహకరిస్తానని తెలియ జేయడం జరిగినది జయ నారాయణ చౌక్ సే హాయ్ హాయ్ కల్చూరి మహాసభ ప్రెసిడెంట్ మధ్యప్రదేశ్ గారు మాట్లాడుతూ ఢిల్లీలో ఎలాంటి ప్రభుత్వ లేదా ప్రైవేట్ విషయాలకు సంబంధించిన కార్యక్రమాలు ఏవైనా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వారికి అవసరపడినప్పుడు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే తనకున్న పరిచయాలతో తక్కువ సమయంలో వాటిని చేపించి సహకరిస్తానని అలాగే ఫెడరేషన్ అభివృద్ధికి వెన్నెముకగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగినదిపప్పా మోడీ రాజ్ కిషోర్, నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ బి కే జె ఎస్ మహాసభ మహారాష్ట్ర గారు మాట్లాడుతూ ఫెడరేషన్ అభివృద్ధికి వెన్నంటే ఉంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి ఎంతోమంది రాజకీయ నాయకులు వ్యాపారస్తులు మేధావులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగినది. ఇందులో ప్రముఖులు రాజేందర్ నివార బీ కే జే ఎస్ పూణే గారు, మదన్ ప్రసాద్ జైస్వాల్ నేషనల్ ప్రెసిడెంట్ బి కే జే ఎస్ అహ్మదాబాద్, రాకేష్ జైస్వాల్ సెక్రెటరీ బి కే జే ఎస్, రమేష్ ఆహుల్వాల్య హర్యాన ప్రెసిడెంట్, బొడ్డు ఆనంద్ గౌడ్ ప్రముఖ వ్యాపారవేత్త హైదరాబాద్, పేరం శివనాగేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ ప్రముఖ పొలిటీషియన్, సత్యనారాయణ గౌడ్ ఐ ఈ ఎస్ ఢిల్లీ, రవీందర్ గౌడ్ ఐ ఏ ఎస్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, మొదలగు వారు హజరై ప్రసంగించడం జరిగినది

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



హన్మకొండ జిల్లా ప్రతినిధి మర్చి 20 ( జన్ ఆంధ్ర)కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారదా దేవి నేడు ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరిని తనిఖీ చేసినారు. తన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలిసి వెళ్ళినారు. కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, ఔషధ స్టోరేజ్ ని, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేసినారు. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విధులను ఎవరు నిర్లక్ష్యం చేయరాదని సూచించినారు. వివాహ వయసు పైన ప్రజలలో అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిరోధించాలని తెలిపినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శిథిలావస్థలో ఉన్న కొన్ని భవనాలను తొలగించడానికి అనుమతి తీసుకొని వెంటనే వాటిని తొలగించాలని ,గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పరిసరాలను పరిశుభ్రత చేయించాలని ఆదేశించినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను సార ప్రకారం త్వరలో పనులు పూర్తి చేస్తామని తెలిపినారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే సమయానుకూలంగా పూర్తి చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్ , స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ లో విస్మరించబడ్డ

### విద్యారంగం ఉద్యోగ, ఉపాధ్యాయులు.

**పెండింగ్ బిల్లులు,**
**పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణం**
**ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం**
**స్వాగతించాల్సిన అంశమే అయినా**
**నిర్థిష్ట నిధులు సరిపోవు.**
**తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి**
**నరసింహ రవీందర్**

నారాయణపేట మార్చ్ 20 ( విజన్ ఆంధ్ర) 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2. శాతంఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు విటన్నిటి కోసం సరిపోకపోవచ్చు . అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదు గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15 శాతం కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదని నెరవేరలేదు. అసలు పి అర్ సి డి ఏ లు పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణం. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18 శాతం కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలి . ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలి. ఆ నిధులకు మరికొన్ని జోడించాలి తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, డి ఎ లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది. ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణమనిజిల్లా అధ్యక్షులు నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నారాయణపేటతెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ తపస్ సంఘం నాయకులు తెలిపారు

## మణికొండ వేదకుమార్ కు అరుదైన గుర్తింపు

### –ఇంటాక్ న్యూఢిల్లీ గవర్నింగ్ కౌన్సిల్ కు నాలుగోసారి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : వారసత్వ సంరక్షణలో చారిత్రాత్మక మైలురాయిని నెలకొల్పిన మణికొండ వేదకుమార్ ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్(కళ) అండ్ కల్చరల్ హెరిటేజ్(సాంస్కృతిక వారసత్వం–ఇంటాక్), న్యూఢిల్లీ గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలలో రికార్డు స్థాయి అత్యధిక ఓట్లతో తిరిగి ఎన్నికైనట్లు డెక్కన్ హెరిటేజ్ అకాడమీ సెక్రెటరి కట్టా ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వేదకుమార్ అర్బన్, రీజినల్ ప్లానర్, అంకితభావంతో పనిచేస్తున్న వారసత్వ సంరక్షకుడు వరుసగా నాలుగోసారి మూడు సంవత్సరాల కాలానికి మళ్లీ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఐఎన్ టీఏసీహెచ్ చరిత్రలోనే అత్యధిక ఓట్లు సాధించడం ఆయన నిబద్ధత, విశ్వసనీయత, వారసత్వ సంరక్షణలో చేసిన విశిష్ట సేవలను ప్రతిబింబిస్తోందని అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవంతో, ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని స్మారక చిహ్నాలు, చారిత్రక భవనాలు, సాంస్కృతిక, సహజ వారసత్వ ప్రదేశాల గుర్తింపు, సంరక్షణ, పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన అనేక దేశాలను సందర్శించి, చారిత్రక నగరాలు, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలు గురించి అధ్యయనం చేశారని తెలిపారు. అంతేకాక, పలు అంతర్జాతీయ వారసత్వ సదస్సులు, వేదికల్లో పాల్గొని, భారతదేశం యొక్క వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. హెరిటేజ్ పరిరక్షణ ధ్యేయంలో వేదకుమార్ ఒక మచ్చు తునక అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, హెరిటేజ్ విభాగంతో కలిసి పనిచేసి, ముడుమల మెగాలిథిక్ మెన్హిర్స్ ను యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చేర్చడంలో కీలక పాత్ర అన్నారు. దీని ద్వారా ప్రాచీన వారసత్వ స్థలానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణను తప్పులు లేకుండా పూర్తి చేయాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చ్20,విజన్ ఆంధ్ర,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో ఏఈఆర్వోలు,తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి లతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని,అన్ని వివరాలను క్రమ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి సమయానికి పబ్లిష్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ప్లాన్లు రూపొందించి,చనిపోయినవారి పేర్లు,డూప్లికేట్ ఓట్లు,షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. అదనంగా,స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ (ఓటర్ల జాబితా)తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొత్త కార్యక్రమం కాదని,స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటివరకు 8 సార్లు నిర్వహించబడిందని,ప్రస్తుతం తొమ్మిదో సారి జరుగుతోందని వివరించారు. గతంలో 2002లో ఈ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితాను సవరించి,నిర్ణీత తేదీ వరకు ఉన్న ఓటర్ల పేర్లతో కొత్త ఫోటోలతో కూడిన జాబితాను ప్రచురిస్తారని,అయితే సమగ్ర కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్ లోఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరుడై ఉండాలని,18 సంవత్సరాలు పూర్తై ఉండాలని,సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకుగానుబూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించామని,కుటుంబాల వారీగా ఫోటో మ్యాపింగ్ చేసి ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు.



మల్టీపుల్,డూప్లికేట్,చనిపోయిన,షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తప్పనిసరిగా తొలగించాలని ఆదేశించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరుగా నమోదు అయితే వెంటనే వాటిని తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 77 శాతం పూర్తైందని,మిగతా పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఉద్యోగస్తులు ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఓటర్ జాబితాలో ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని, బిఎల్ఓలు,సూపర్వైజర్లు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,ఎన్నికల డి టి విజయ్,ఎఈఆర్వోలు, తహసిల్దార్లు,ఏ ఎమ్ ఎల్ టి.హాజరయ్యారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి...ప్రజా సంక్షేమం డ్యాసలేని ప్రభుత్వం

### పట్టణ బిజెపి అధ్యక్షులు పోశల్ వినోద్



నారాయణపేట మార్చి 20(విజన్ ఆంధ్ర) ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి అని సామాన్యుడి సంక్షేమం పై డ్యాసలేని ప్రభుత్వమని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు..గత పాల కుల ఆడంబరాలకు భిన్నంగా, క్షేత్రస్థాయిలో బడ్జెట్లో 6 గ్యారంటీల సరిపడ నిధులు కేటాయిం చక మసిబూసి మారేడు కాయ చేసిందని విమర్శిం చారు. ముఖ్యంగారైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతు భరోసాకు రూ. 18,000 కోట్లు,పంట బీమాకు రూ. 1,886 కోట్లు, సన్న వడ్ల బోనస్ కోసం రూ. 3,5 00 కోట్లు కేటాయించిన ప్రభు త్వం అంతా గారడి చేసిందని ఇంతవరకు రైతు రుణమాఫి చేయలేదని రైతుబంధు ఎగవేసిందని ఆరోపించారు.ఃమహిళా సాధికారత సాధన యే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం తప్పా ప్రతి గృహానికి నెలకు 2వేల 5 వందల సహాయం ఊసు లేదన్నా రు. విద్య, యువత స్వయం సంవృద్ధి పై అసలే డ్యాసలేదన్నారు. నిరుద్యోగ భృతి కి ఎలాంటి నిధులు కేటాయించకుండా నిరుద్యోగులను మళ్ళీ వంచించిందని అన్నారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులు ఫీజు రియాంబర్స్ మెంట్ కోసం ఎములకు సరిపోవని అన్నారు. మొత్తానికి ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అట్టర్ ఫ్లాప్ అని పేర్కొన్నారు.

## ఈ నెల 26న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్సశిబిరం..



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 20 జిల్లావైద్యఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26న గురువారం నాడు ఉదయం 9నుండి 12గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 12గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేకకంటిపరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైనవారికి,క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకుపంపనున్నట్లుతెలిపారు .రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు. వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# పట్టాలిచ్చి ఇండ్ల స్థలాలు మరిచారు



సూర్యాపేట మార్చి 20:(విజన్ ఆంధ్ర)ఇమాంపేట బేడ బుడగ జంగాలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇండ్ల స్థలాలు ఇంతవరకు ఇవ్వలేదని బేడ బుడగ జంగాల హక్కుల దండు అధ్యక్షులు బాణాల వెంకన్న అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002లో ఇమాంపేటలో 62 మందికి ఇండ్ల పట్టాలిచ్చారని, కొన్ని సంవత్సరాలు అందులోనే జీవనం సాగించామని తర్వాత జీవనోపాధి కోసం వేరే ఊరికి వెళితే వచ్చేవరకు ఇండ్లు మొత్తం కాల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల నుండి ఆఫీసు, కోర్టు ల చుట్టూ తిరుగుతున్నామని అయినా కానీ పట్టించుకోవడంలేదన్నారు. ఇలాగే మమ్మల్ని పట్టించుకోకుండా ఉంటే ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఇప్పటికైనా కలెక్టరు మాకు ఇండ్లు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, శ్రీను, నరేష్, రాంబాబు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మార్చ్ 20 (విజన్ఆంధ్ర) జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.. ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆపై కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. శుక్రవారం మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డి యి ఆ రాజు, డిపిఓ మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో దూసుకుపోతున్న డిజిటల్ విద్య

CENTRAL SQUARE FOUNDATION

హైదరాబాద్, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక విద్యా సంస్కరణల రంగంలో పనిచేస్తున్న న్యూఢిల్లీ కేంద్రంగా ఉన్న స్వ చ్ఛంద సంస్థ సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన భారీ సర్వే రెండో సంచిక 'భారత్ సర్వేఫర్ ఎడ్ టెక్(బేస్ )' ను తాజాగా విడుదల చేసినట్లు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శవేతా శర్మా కుక్రేజా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అల్పాదాయ వర్గాల కుటుంబాల్లో ఉన్న తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధన, అభ్యాస ప్రక్రియలో టెక్నాలజీని ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై ఈ సర్వే స్పష్టమైన వివరాలు అందించినట్లు చెప్పారు. ఈ సర్వేలో సుమారు 1,500 మంది పాల్గొన్నారని, వీరిలో 1,250 విద్యార్థుల కుటుంబాలతోపాటు 250 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, తక్కువ నుంచి మధ్యస్థ ఫీజు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 6-18 ఏళ్ల పిల్లలు ఉన్నకుటుంబాలను ఈ అధ్యయనం పరిశీలించిందన్నారు. అదే ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులను కూడా సర్వేలో చేర్చి తరగతి గదుల్లో టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అధ్యయనం చేసినట్లు తెలిపారు.

# మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

## అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

టెహ్రాన్,మార్చి20: మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు.

# జిల్లా ఎంటీ పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా ఎస్పీ డి జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ పూల్ లో హైడ్రాలిక్ లిఫ్ట్ స్థాపన కోసం షెడ్ నిర్మాణానికి జిల్లా ఎస్పీ డి. జానకి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) ఏర్పాటు ద్వారా వాహనాలకు ఆయిల్ మార్పిడి, వాషింగ్ మరియు మరమ్మత్తులు సులభంగా, వేగంగా చేయుటకు వీలవుతుందని చెప్పారు. దీని వల్ల వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు. అలాగే, పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సేవలను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు ఎస్పీ చీదీ. రత్నం,"ూ= అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఋూ ణజ=దీ రమణా రెడ్డి, వర్టికల్ ఋూ బాలాజీ, మీూ నగేష్, =× అడ్మిన్ కృష్ణయ్య, =× ఎ+౦ అశోక్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై షబ్బీర్ అలీ ప్రశంసలు

## – ప్రజా అనుకూల బడ్జెట్, మైనారిటీల సంక్షేమం, సామాజిక న్యాయానికి ఊతం



కామారెడ్డి బ్యూరో మార్చ్ 20 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శుక్రవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క సమర్పించిన బడ్జెట్‌ను ప్రశంసించారు. ఈ బడ్జెట్ రైతులకు, ప్రజలకు అనుకూలంగా ఉండటంతో పాటు సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ. 3,769 కోట్లు కేటాయించడం పట్ల షబ్బీర్ అలీ స్వాగతం పలికారు. ఇది వారి సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాల పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే రూ. 178 కోట్ల పెరుగుదల ఉండటం, మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుందని తెలిపారు. మైనారిటీ మహిళలకు 10,000 కుట్టు యంత్రాల పంపిణీ, 4,655 మంది మైనారిటీ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ వంటి కార్యక్రమాలు ఆర్థిక స్వావలంబనను పెంపొందించడంలో, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్‌లో మైనారిటీలను సంక్షేమ ప్రణాళికల కేంద్రంగా ఉంచి, విద్య, వ్యాపారాభివృద్ధి, ఆర్థిక స్వతంత్రతపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రూ. 6,000 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇతర వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని అన్నారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలు ఏర్పాటు చేయబడుతున్నాయని, అందులో 79 పాఠశాలలకు అనుమతులు లభించగా, 44 చోట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమానికి రూ. 36,000 కోట్లకు పైగా కేటాయించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఎస్సీలకు రూ. 11,784 కోట్లు, ఎస్టీలకు రూ. 7,937 కోట్లు, బీసీలకు రూ. 12,511 కోట్లు కేటాయించడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విడుదలతో పాటు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాల విస్తరణ ద్వారా చారిత్రక అసమానతలను తగ్గించి, వెనుకబడిన వర్గాలకు ప్రయోజనాలు చేరేలా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ముస్లిం సామాజిక వర్గానికి రంజాన్ శుభాకాంక్షలు

## నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్ష మానవతావాదాన్ని శాంతిని చాటే గొప్ప పండుగ రంజాన్

## శివారెడ్డి పెట్ ప్రముఖ వ్యాపారవేత్త ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( విజన్ ఆంధ్ర ) : పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రంజాన్ మాసంలోనే అవతరించిందని శివారెడ్డి పెట్ ప్రముఖ వ్యాపారవేత్త ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. రంజాన్ పండుగకు మరో పేరు "ఈద్ ఉల్ ఫితర్" అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి బైబుల్ ముదిరాజ్ తో మాట్లాడారు. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రంజాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రంజాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రంజాన్" మాసం. రంజాన్ మాసం ఆత్మ నియంత్రణ దైవభక్తి దానధర్మాలకు ప్రతీక. నెల రోజుల పాటు పగలు ఉపవాసం (రోజా) ఉంటూ, ఖురాన్ పఠిస్తూ, పేదలకు సహాయం (జకాత్) చేస్తారు. మానవతావాదాన్ని, శాంతిని చాటుతూ, అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపే పెద్ద పండుగ రంజాన్ అని ఆయన గుర్తు చేశారు. కోపాన్ని, చెడు ఆలోచనలను అదుపులో ఉంచుకుని, దైవచింతనతో గడపడం, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడం రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశం. నెల రోజుల ఉపవాసాల తర్వాత, నెలవంక కనిపించాక జరుపుకునే సంబరమే ఈద్-ఉల్-ఫితర్. అందరూ కొత్త బట్టలు ధరించి, ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి, షీర్ ఖుర్మా తింటూ ఆనందాన్ని పంచుకుంటారు. రంజాన్ పండుగ మానవులలో ఓర్పు, దయ, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



మంచిర్యాల జిల్లా ప్రతినిధి 20,(విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నయవంచనకు గురిచేసిందని మండిపడ్డారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అక్కడక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు కేటాయించి నిజమైన అర్హులకు అన్యాయం చేశారన్నారు. కమిషన్ల కోసం ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారని, బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగినటువంటి అవకతవకల మీద కోర్టు స్టే తెచ్చుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఒక్క వృద్యాప పించను, వితంతు పింఛను గాని నూతనంగా మంజూరు చేసింది లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న స్కూటీల ఊసే లేదన్నారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో రైతులకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా రైతులను మోసం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారని ఆయన అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేవలం బిజెపి ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారని ఉద్దేశంతో రైతుబంధు ఇస్తామని ప్రకటించడం రైతులను దగా చేయడం కోసమే అని ఆయన పేర్కొన్నారు. మంచిర్యాల మార్కెట్ రోడ్ లో రోడ్డు వెడల్పు పేరుతో అభివృద్ధి పేరుతో ఇష్టా రీతిన ఇళ్లను షాపులను కూల్చివేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసారని ఉద్దేశంతోనే కక్షపూరితంగా కూల్చివేతలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొంతమంది అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, సుస్థిరమైన పాలన అందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పరిపాలన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దుర్గం అశోక్ , వంగపల్లి వెంకటేశ్వరరావు, ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, పట్టి వెంకటకృష్ణ, కోడి రమేష్, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, ముత్తె సత్తయ్య, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్, మహేందర్ గౌడ్, మంత్రి సురేఖ రామయ్య, ఠాకూర్ శైలేందర్ ఉదయశ్రీ, మండల అధ్యక్షులు, అమీరిశెట్టి రాజు కుమార్, కుర్రె చక్రవర్తి, రంగా శ్రీశైలం, సత్రం రమేష్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత సత్యం , మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గన్ గోర్ పూజలో పాల్గొన్న మార్వాడీలు

నారాయణపేట మార్చ్ 20 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని మార్వాడీలు శుక్రవారం గన్ గోర్ పూజా కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు అంతకుముందు దుర్గామాతకు మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారికి ఓడిని నింపారు ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఈరోజు అమ్మవారిని ప్రత్యేక పూజలతో పూజిస్తే అష్టైశ్వర్యాలతో పాటు సుఖ సంతోషాలతో పాటు ఇంట్లో సంతానం విరజల్లుతుందని అమ్మవారి కృప ఉంటుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం ఉందని అన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మార్వాడి కుల సంఘం మహిళలు పాల్గొన్నారు

# జిల్లాలో రంజాన్ సందర్భంగా పోలీసు బందోబస్తును పరిశీలించిన అదనపు ఎస్పీ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 20 విజన్ ఆంధ్ర జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు శుక్రవారం మహబూబ్నగర్ పట్టణంలోని ఇద్గా వక్ఫ్-ఎ-రహ్మానియా వద్ద అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించబడనున్న ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌కు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు ఇతర సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఇద్గా పరిసర ప్రాంతాలలో కట్టుదిట్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## ప్రేమ,శాంతి,దానగుణానికి నిదర్శనం రంజాన్..

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..



సూర్యాపేట మార్చి 20:(విజన్ ఆంధ్ర )రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి నర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ నెల రోజుల పాటు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈనెల 21న జరిగే రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. రంజాన్ పండుగను సూర్యాపేట నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఇక్కడి ప్రజల ఐకమత్యానికి ప్రతీక అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని, పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత నిష్ఠతో అల్లాను ప్రార్థిస్తారని తెలిపారు. ఆత్మీయతకు మారుపేరైన రంజాన్ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. సూర్యాపేట నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ

## సొంతింటి కోసం కలం యోధుల పోరు..

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్




ఖమ్మం, మార్చి 20 ( విజన్ ఆంధ్ర)సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.

